జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.

వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 291 విశాఖపట్నం బుధవారం 06 జులై 2022 8 పేజీలు వెల : 5.00

## రూ.931.02 కోట్లతో..

# జగనన్న విద్యాకానుక

- కర్నూలు జిల్లా ఆదోనిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంఛనంగా జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ
- వరుసగా మూడో ఏడాది ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్ల పిల్లలకు అందజేత
- 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మందికి లబ్ధి



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: వేసవి సెలవుల అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూళు ప్రారంభమైన తొలిరోజు జూలై 5న సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా వరుసగా మూడో ఏడాది కూడా జగనన్న విద్యాకానుక (జేవీకే) స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసింది. కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వీటి పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మంది విద్యార్థులకు ఇవి అందనున్నాయి. ఇందుకోసం రూ.931.02 కోట్లను ప్రభుత్వం వ్యయం చేస్తోంది.

**విద్యపై వ్యయం భవిష్యత్తుకు పెట్టుబడి**

విద్యపై పెట్టే వ్యయం విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి అనే మహోన్నత ఆశయంతో సీఎం జగన్ ఏటా విద్యారంగానికి బడ్జెట్‌లో రూ.వేల కోట్లు కేటాయిస్తున్నారు. విద్యార్థుల అభ్యసనానికి అవసరమైన అన్ని వనరులను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఇందులో భాగంగా.. జగనన్న విద్యాకానుక కింద బడులు తెరిచిన తొలిరోజే ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ (కుట్టుకూలితో సహా), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బై లింగ్యువల్ (తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఉండే) పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌తో పాటు అదనంగా ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీని ప్రభుత్వం అందిస్తుంది. (మిగతా 2లో..)



## పిల్లల చదువు కోసం.. ఎక్కడా వెనక్కి తగ్గేదిలే..

### సీఎం జగన్

## విద్యాసంవత్సరం ఆరంభంలోనే విద్యాకానుక

నంద్యాల,ప్రజాపాలన ప్రతినిధి: కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం చదువుల్లో రాణించేందుకు వారికి అవసరమైన అన్ని వనరులను కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది కూడా జగనన్న విద్యాకానుక (జేవీకే) స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసింది. వేసవి సెలవుల అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూళ్లు ప్రారంభమైన తొలిరోజు జూలై 5న సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా విద్యార్థులకు ఈ కిట్లు అందించారు. కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వీటి పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మంది విద్యార్థులకు ఇవి అందనున్నాయి. ఇందుకోసం రూ.931.02 కోట్లను ప్రభుత్వం వ్యయంచేస్తోంది. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'దేవుని దయతో ఈ రోజు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. 47.40 లక్షల మంది విద్యార్థులకు విద్యాకానుకను అందిస్తున్నాం. విద్యాకానుక కోసం రూ.931 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పేదరికం నుంచి బయటపడాలంటే ప్రతి ఇంట్లో మంచి చదువు ఉండాలి. నాణ్యమైన చదువుతోనే పేదరికం పోతుంది. ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ మీడియం చదువుకోవాలి. పిల్లలను బడికి పంపే తల్లులకు అమ్మ ఒడి అమలు చేస్తున్నాం. నాడు-నేడు కింద? ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాం. జగనన్న గోరుముద్ద పథకంతో బడి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. బైజూస్ యాప్‌ను పేద పిల్లలకు అందుబాటులోకి తెస్తున్నాం. విద్యార్థుల కోసం బైలింగువల్ పాఠ్యపుస్తకాలు ఇచ్చాం. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీకూడాఅందజేస్తున్నాం. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చాం.

**విద్యాసంవత్సరం ఆరంభంలోనే విద్యాకానుక**

పిల్లల భవిష్యత్‌పై దృష్టిపెట్టిన ప్రభుత్వం మాది. విద్యాసంవత్సరం ఆరంభంలోనే విద్యాకానుక అందిస్తున్నాం. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు ఇస్తున్నాం. ఒక్కో కిట్ విలువ రూ.2వేలు. విద్యార్థుల ఖర్చు గురించి ఎక్కడా వెనక్కి తగ్గలేదు. 8వ తరగతిలో అడుగుపెట్టే ప్రతి విద్యార్థికి ట్యాబ్. రూ.12వేల విలువైన ట్యాబ్ విద్యార్థులకు ఇస్తున్నాం. 2020-21లో విద్యాకానుకకు రూ.648 కోట్లు ఖర్చు చేశాం. 42.34 లక్షల మందికి లబ్ధి చేకూరింది. 2021-22లో విద్యాకానుకకు రూ.789 కోట్లు ఖర్చు చేశాం. 45.71లక్షల మందికి లబ్ధి చేకూరింది. మూడో ఏడాదిలో విద్యాకానుకకు రూ.931 కోట్లు ఖర్చు చేస్తుండగా.. 47.40 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. (మిగతా 2లో..)

## రైలును తగులబెట్టి నన్ను హత్య చేయాలని చూశారు:ఎంపీ రఘురామ



దిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: భీమవరానికి వెళ్తున్న తనను ఆంధ్రా సరిహద్దులో హత్య చేసేందుకు కుట్ర చేశారని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు ఆరోపించారు. ఇందుకు సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా స్థానిక ఎంపీగా అధ్యక్షత స్థానంలో ఉండాల్సిన తనను భీమవరం రాకుండా ఏపీ పోలీసులు కుట్ర చేశారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు డీజీ కార్యాలయం నుంచి వెళ్లిన సమాచారం తన వద్ద ఉందని పేర్కొన్నారు. తన ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఏపీ ఇంటెలిజెన్స్ పోలీసుల వ్యవహారంపై కోర్టు వెళ్తానని స్పష్టం చేశారు. సత్తెనపల్లి వద్ద బోగిని తగులబెట్టి తనను హత మార్చాలని చూశారని రఘురామ తీవ్ర ఆరోపణలు చేశారు. మరోవైపు రఘురామను ట్రైన్‌లోనే మట్టుబెట్టాలని చూశారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీ రఘురామను హత్య చేయటానికి ప్లాన్ చేశారన్నారు. హైదరాబాద్ నుంచి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో రఘురామ భీమవరం వచ్చుంటే అదే చివరి రోజు అయ్యేదన్నారు. బేగంపేటలో రైలు దాడి సమాచారం రాగానే.. రైలు దిగి పోయి ప్రాణాలు కాపాడుకున్నారన్నారు. ఇది నిజం కాదని వైకాపా అంటే సీబీఐతో విచారణ చేయిస్తే నిజాలు తెలుస్తాయన్నారు. ప్రధాని ఏపీకి వస్తున్నప్పుడే ఎంపీని హత్య చేయటానికి ప్లాన్ చేశారంటే జగన్ పాలన ఎలా ఉందో అర్థమవుతోందన్నారు.

## ప్రధాని పర్యటనలో నల్ల బెలూన్ల ఘటన.. ఐదుగురు అరెస్ట్



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని మోడీ ఏపీ పర్యటనకు వచ్చి వెళ్తున్న సందర్భంగా నిరసన తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు నల్లబెలూన్లు గాలిలోకి ఎగరేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు నిన్న రాత్రి ఐదుగురిని అదుపులోకి తీసుకుని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. అర్ధరాత్రి 2 గంటల వరకు హైడ్రామా కొనసాగగా.. ఎట్టకేలకు వారికి బెయిల్ మంజూరైంది. గన్నవరం పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో కాంగ్రెస్ నాయకురాలు సుంకర పద్మశ్రీ, సావిత్రి, కిషోర్, రవికాంత్, రాజశేఖర్ ఉన్నారు. కాగా, ప్రధాని పర్యటనలో భద్రతా లోపాలపై ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. అయితే, పోలీసులు మాత్రం ఎలాంటి భద్రతా లోపం లేదంటున్నారు. నాలుగు కిలోమీటర్ల దూరంలో బెలూన్లు ఎగురవేసినట్లు తెలిసిందని కృష్ణా జిల్లా ఎస్పీ పేర్కొంటున్నారు. అయితే దీనిపై పూర్తి స్థాయి విచారణ జరుపుతామని డీఎస్పీ విజయపాల్ వెల్లడించారు.

## నేటి నుంచి 10వ తరగతి సప్లిమెంటరీ



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 2021-22 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 2,01,627 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వివరించారు. ఇప్పటికే హాల్ టికెట్లు విడుదల చేశామని వెల్లడించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## నలుగురు మత్స్యకారులు గల్లంతు



కృష్ణా,ప్రజాపాలన ప్రతినిధి: పొట్టకూటి కోసం చేపల వేటకు వెళ్లిన నలుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. ఈ విషాద ఘటన మచిలీపట్నం మండలంలో చోటు చేసుకోంది. వివరాల ప్రకారం.. నాలుగు రోజుల క్రితం చేపల వేట కోసం నలుగురు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. అనుకోకుండా వాళ్ల ప్రయాణిస్తున్న బోటు ఇంజన్ పాడైనట్లు తమ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే గత రెండు రోజుల నుంచి వారి సెల్ ఫోన్లు పనిచేయకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దీంతో తమ వారు ప్రాణాలతో ఉన్నారో...లేరో తెలియక గల్లంతైన మత్స్యకారుల కుటుంబసభ్యులు తల్లడిల్లిపోతున్నారు. ఆ నలుగురు క్యాంబెల్‌పేటకి చెందిన వారుగా అధికారులు తెలిపారు. గల్లంతైన మత్స్యకారుల వివరాలు. .విశ్వనాథపల్లి చినమస్తాన్ (55), రామాని, నాంచార్లు (55), చెక్క నరసింహారావు (50), మోకా వెంకటేశ్వర రావు (35). మరో బోటులో క్యాంబెల్ పేట మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా... బహుజనులు రాజకీయాల్లో రాణించాలి

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



అనంతపురం(ప్రజాపాలన ప్రతినిధి): రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు పోరాడాలని, తమ హక్కుల సాధనకు రాజకీయంగా కూడా రాణించాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) జాతీయ కన్వీనర్, మాజీ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ శివభాగ్యరావు బహుజన్‌పేర్కొన్నారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్‌ఆస్‌ఈఎఫ్) ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్‌ఈఎఫ్ రాయల సీమ అధ్యక్షురాలు అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డాక్టర్ శివభాగ్యరావు బహుజన్ తో పాటు పార్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం ఇన్చార్జ్ గూడూరు సీతా మహాలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివభాగ్యరావు మాట్లాడుతూరూ.వందల కోట్లకు అధిపతులుగా వందల సంఖ్యలో బహుజనులున్నా, ఆ వర్గాల అభి వృద్ధికి బహుజనులు సహకరించ డంలేదన్నారు. అన్ని నియోజక వర్గాల్లో పార్స్ బహుజనుల పొలిటికల్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గూడూరు సీతామ హాలక్ష్మి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం సాధించడం ద్వారానే బహుజనులు కోల్పోయిన అవకాశాలు, హక్కులు సాధించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఆర్తోస్‌ఈఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, రాయలసీమ అధ్యక్షుడు డాక్టర్ ఎండీనాగభూషణం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాధవరావు, జోనల్ నాయకులు కోటిమల్లేష్, యల్లన్న, జిల్లా అధ్యక్షుడు పుట్లూరు సుధాకర్, ప్రధానకార్యదర్శిగోవిందరాజులు, రాష్ట్ర యూనివర్సిటీస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సాకే నాగప్ప, గూడూరు పుష్పలత, ఓబులేసు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్: 05 జులై ప్రజాపాలన :'జగనన్న సంపూర్ణ గృహ హక్కు' పథకంపై లబ్ధిదారుల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే నిర్దేశించిన లక్ష్యాలను రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. మచిలీపట్నం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మంగళవారం సాయంత్రం ఆయన ఓటిఎస్, గృహ నిర్మాణాల ప్రగతిని ఆర్డీవోలు, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపిడివోలు, తహాశీల్దార్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా సంభాషించి ఓటియస్‌లో రిజిస్ట్రేషన్, డిజిటల్ సైనింగ్, వంటి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్(వీసీ) ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన్‌టైమ్ సెటిల్మెంట్‌లో ఆన్‌లైన్ డేటాకు ఆఫ్‌లైన్ డేటాకు మధ్య వ్యత్యాసం ఉండరాదన్నారు. పంచాయతి సెక్రటరీలకు డిజిటల్ అసిస్టెంట్లకు సమన్వయం ఉండాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు దిగువ స్థాయి సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల తహాశీల్దార్లు ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ఓటిఎస్ ప్రక్రియను అవెూదించాలని అనంతరం ప్రింటింగ్ ప్రక్రియ, డాక్యుమెంట్, విఆర్వో అమోదం, అనంతరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హెూదా కలిగిన పంచాయతీ సెక్రటర్లు, స్కానింగ్ అప్రూవల్ చేసే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వన్‌టైమ్ సెటిల్మెంట్ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అదేవిధంగా తహాశీల్దార్లు, ఎంపిడివోలు స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓఓఎస్‌పై సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా సర్వర్, ఇంటర్నెట్, పవర్ తదితర సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం ద్వారా ఓటిఎస్ ప్రక్రియను వేగవంతం చేయగలమన్నారు. పంచాయతీ సెక్రటరీలు తమతో పాటు వాలంటీర్లను కూడా తీసుకెళ్లడం ద్వారా డాక్యుమెంటేషనకు అవసరమయ్యే ఆధార్, ఫోటోస్ తదితర వాటిని సేకరించుకునేందుకు వీలుంటుందని తెలిపారు. జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం లబ్ధిదారులకు యూజర్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీ నుంచి ప్రభుత్వం వంద శాతం మినహాయింపు కల్పించినట్లు కలెక్టర్ సందర్భంగా చెప్పారు. డాక్యువెంట్ ఉపయోగాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. మండలవారీగా డాక్యుమెంట్ల సేకరణపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో ఉయ్యూరు , పెడన మునిసిపాలిటీల పరిధిలో గృహ నిర్మాణ పనులలో పురోగతి లేదని సంబంధిత కమిషనర్లను వివరణ కోరారు. ఉన్నాయని సెటిల్మెంట్ (ఓటిఎస్) ప్రక్రియ ఏ స్థాయిలోనూ పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మరో వారం రోజుల వ్యవధిలో ఈ-కె వై సి యాప్ అందుబాటులోనికి రానుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల , డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వర్లు, హెూసింగ్ పి డి కె. రామచంద్రన్, డి పి ఓ ఏ డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఉచిత విద్యుత్ పథకాన్ని నీరుగార్చే కుట్రే





హనుమాన్ జంక్షన్ ప్రజాపాలన జూలై5::హనుమాన్ జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జంక్షన్ లోని కాకాని కళ్యాణమండపం లో వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 18.50 లక్షల పంపుసెట్ల ఉన్నాయని వీటి కింద 30 లక్షల ఎకరాల్లో రైతులు ఆహార,ఉద్యాన పంటలు సాగు చేయటవే కాకుండా, చెరుకు,పత్తి,పామాయిల్ లాంటి వాణిజ్య పంటలు పండించి పరిశ్రమలకు కావలసిన ముడిసరుకు అందిస్తున్న రైతుల పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తలొగ్గి జి.ఓ నెంబర్. 22 ను ఇవ్వటం వే కాకుండా వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు చేయాలని నిర్ణయం తీసుకోవటం చాలా దారుణం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఏలినేని కేశవరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర చెరుకు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.ఏన్.వి శర్మ తదితరులు మాట్లాడుతూ. శ్రీకాకుళం జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అంటూ వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నగదు చెల్లించటం లేదని పొరుగున ఉన్న తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు వ్యతిరేకించినా, మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్లడం దారుణం అని నగదు బదిలీ అంగీకార పత్రాలు ఇవ్వమని విద్యుత్ సిబ్బంది గానీ ఇతర సిబ్బంది గ్రామాల్లో కి వచ్చి రైతులను అడిగితే వారిని తరిమి కొట్టాలని వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు విధానాన్ని రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకొని ప్రస్తుత ఉచిత విద్యుత్ వ్యవసాయ విధానాన్నే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం భారీగా హాజరైన రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల లో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం హనుమాన్ జంక్షన్ లోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు కు పూర్తి వివరాలతో వినతిపత్రం అందించారు. దీనిపై ఏ.డి.ఈ బి. శ్రీనివాసరావు స్పందిస్తూ నగదు బదిలీ అంగీకార పత్రాలు ఇవ్వమని రైతులను ఎక్కడా కూడా మేము ఒత్తిడి పెట్టడం లేదని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శక సూత్రాల ప్రకారం స్వచ్ఛందంగా ఇచ్చిన రైతుల నుంచే అంగీకార పత్రాలు తీసుకుంటున్నామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రైతు సంఘం నాయకులు తుమ్మల అంజిబాబు, జనసేన రైతు సంఘం నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, సిపిఎం రైతు సంఘం నాయకులు బేతా శ్రీనివాసరావు, టిడిపి రైతు సంఘం నాయకులు తుమ్మల జగన్ మోహన్ రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి స్థానిక నేతలు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, అట్లూరి శ్రీనివాసరావు,యనమదల దాసు, కలపాల సూర్యనారాయణ, పర్వతనేని రాజేంద్ర, పాతూరి సత్యనారాయణ, తోట సాంబశివరావు,ముల్పురి దన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టులో నవకల్పనలు, వ్యవస్థాపక సమ్మిట్

నరసాపురం, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై.ఎన్. కళాశాల సెమినార్ హాలులో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో నవకల్పనలు వ్యవస్థాపకత అభివృద్ధి సెంటర్, ఐ.యు.థింక్ సంస్థలు సంయుక్తంగా ఆగష్టు 3 మరియు 4 వ తేదీలలో నిర్వహించనున్న "నవకల్పనలు మరియు వ్యవస్థాపకత సమ్మిట్-2022" కు సంబంధించిన బ్రోచరును కళాశాల సెక్రెటరి అండ్ కరెస్పాండంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ కళాశాలలో నవకల్పనలు ద్వారా వ్యాపార, వాణిజ్య స%శీ%స్థలు స్థాపించుకొనుటకుగాను విద్యార్థినీ విద్యార్థులకు అనేక మౌలిక వసతులను కల్పించడం జరిగిందని దీనిపై వారికి అవగాహన పెంపొందించే విదంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సమ్మిట్ ను ఆగష్టు నెలలో నిర్వహించనున్నామని తెలిపారు. ఐ.యు.థింక్ సంస్థ వ్యవస్థాపకురాలు యర్రంశెట్టి జ్యోత్స్న మాట్లాడుతూ నవకల్పనల ద్వారా స్టార్ట్-అప్స్ సంస్థలను స్థాపించుకుని తద్వారా విద్యార్థిని విద్యార్థులు వారి కాళ్ళమీద వారు నిలబడ వచ్చునని ఇతరులకు కూడా ఉపాది కల్పించ వచ్చునని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ.పి.వి. అప్పారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, పి.జి. ఇంచార్జి డైరెక్టర్, డా. ఆర్. పార్ధసారధి, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, ఇంటి ప్రభాకర్, ఎం. మాణిక్యరావు పాల్గొని ప్రసంగించారు. డిగ్రీ కామర్స్ డిపార్టుమెంటు అధ్యాపకులు, కామర్స్ మరియు బి.బి.ఎ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎం.బి.ఎ విభాగం లెక్చరర్ గ్రంది రూపాంజని వందనసమర్పణ చేశారు.

# వెనక్కి తగ్గేదిలే..

(మొదటిపేజీ తరువాయి)

**ఎందుకు ఈ కార్యక్రమం చేస్తున్నామంటే..**

విద్యాకానుకలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, 3 జతల యూనిఫామ్ క్లాత్, జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్ట్, స్కూల్ బ్యాగ్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇస్తున్నాం. ఎందుకు ఈ కార్యక్రమం చేస్తున్నామంటే.. బడిమానేసే పిల్లలు తగ్గాలి. పిల్లల్ని బడికిపంపేలా, పెద్ద చదువులు చదివించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక అంతరాలు తగ్గాలి. అప్పుడు ప్రతి ఇంట్లో ఆనందం చూడగలుగుతాం. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరిగాయి. ప్రభుత్వ స్కూళ్లలో దాదాపు 7లక్షల మందికి పైగా చేరారు. విద్యారంగంలో 9 ప్రధాన పథకాలను అమలు చేస్తున్నాం అని సీఎం జగన్ అన్నారు.

**ఆదోనికి వరాల జల్లు**

స్థానిక ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అడిగిన మేరకు ఆదోనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీకాలేజ్‌ను మంజూరు చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఆటోనగర్, జగనన్న కాలనీలకు బీటీ రోడ్లు, రోడ్ల విస్తరణ కోసం రూ.50కోట్లు మంజూరు చేస్తున్నట్లు సభా వేదికనుంచే ప్రకటించారు.

# రూ.931.02 కోట్లతో.. జగనన్న విద్యాకానుక

(మొదటిపేజీ తరువాయి)

గతంలో అందుకోని వారు, ప్రస్తుతం కొత్తగా చేరిన వారికి మాత్రమే ఈ డిక్షనరీలను ఇస్తారు. బోధనా కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా ఈ నెల 5 నుంచి నెలాఖరు వరకు కిట్లను అందజేస్తారు. జగనన్న విద్యాకానుక కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లలో రూ.2,368.33 కోట్లు వెచ్చించింది.

**మూడేళ్లలో జేవీకే కింద రూ.2,368.33 కోట్లు వ్యయం**

ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.931.02 కోట్లు వెచ్చిస్తోంది. ఒక్కో కిట్ విలువ దాదాపు రూ.రెండువేలు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు తెలిసినవే.వీటన్నింటి ఫలితంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు ఏటా పెరుగుతున్నాయి. పలుచోట్ల 'సీట్లు లేవు' అన్న బోర్డులు పెట్టే పరిస్థితి కూడా ఏర్పడుతోంది. నిజానికి.. గత ప్రభుత్వంలో స్కూళ్లు తెరిచి 6-7 నెలలు అయినప్పటికీ యూనిఫార్మ్‌ల సంగతి దేవుడెరుగు, కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితి. ఇక ఇతర వస్తువుల ఊసేలేదు. ఈ పరిస్థితిని సమూలంగా మారుస్తూ సీఎం జగన్ పాఠశాలలు తెరిచిన రోజు నుండే జగనన్న విద్యా కానుక కిట్ అందిస్తున్నారు.

# మత్స్యకారులకు ఏదైనా జరిగితే ప్రభుత్వందే బాధ్యత: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం : 05 జులై ప్రజాపాలన :బందరునుండి సముద్రంలో వేటకు వెళ్ళిన బలంగం ఏడుకొండలు బోటు ఆచూకి తప్పిపోయిందని మాజీమంత్రి కొల్లు రవీంద్రకు సమచారం అందడంతో మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డితో సమావేశంలో ఉన్న ఆయన మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు గార్లతో పాటు క్యాంబెల్ పేట వెళ్ళి ఏడుకొండలు కుటుంబాన్ని కలసి వివరాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పాడు. బోటులో ఉన్న నలుగురు సభ్యులు చివరగా నర్సాపురం అంతర్వేది దగ్గర బోటు ఆగిపోయిందని ఫోన్ ద్వారా సమాచారం స్థానికులకు అందింది. వెంటనే స్థానికులు కొన్ని బోట్లతో బయలుదేరి వెతకడం జరిగిందని మీడియా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మత్స్యకారులకు ఏదైనా జరిగితే ప్రభుత్వందే బాధ్యత అని పేర్కొన్నారు. బోటు తప్పిపోయి రెండు రోజులు అవుతున్న ప్రభుత్వం తరుపునుండి చర్యలు సంతృప్తి కరంగా లేవని, స్పందించాల్సిన స్థాయిలో ప్రభుత్వం స్పందించడం లేదని తెలుస్తుందని తెలిపారులి. అక్కడ నుండి ఫిషరీష్ అధికారులతో మాట్లాడిన కొల్లు రవీంద్ర గత అనుభవాలతో వారికి సూచనలు చేయడం జరిగింది. అంతేకాకుండా కాకినాడ మాజీఎమ్మెల్యేకి సమచారం ఇచ్చి అక్కడనుండి కొన్ని బోట్లు వెంటనే గాలింపుకు పంపేలా చర్యలు తీసుకోవడంతో పాటు నర్సాపురంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో మాట్లాడి అక్కడినుండి కూడా కోన్ని బోట్లను గాలింపుకు పంపడం జరిగిందని తెలిపారు.సంఘటన తెలిసిన వెంటనే ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి అటూ కాకినాడ, నర్సాపురం, ఇటు బందరు బోట్లు, కోస్టుగార్డులను పంపి గాలింపు చర్యలు చేపట్టి ఉంటే ఇప్పటికే ఆ బోటు దొరికేదని అన్నారు. లిగతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇలాంటి సంఘటనే జరిగితే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే స్పందించి బ్లోషి, కోస్టు గార్డులు, హెలికాప్టర్ల ద్వార గాలింపు చర్యలు చేపట్టి కలకత్తా దగ్గర అచూకిని కనిపెట్టడం జరిగింది. అదేరకంగా సి.యం. జగన్ మోహన్ రెడ్డి గారు స్పందించి ఈ మత్స్యకార కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుచున్నాను. ఇప్పటికే ప్రభుత్వం మత్స్యకారుల పట్ల కొంత నిర్లక్ష్యధోరణిలో వ్యవహరిస్తుంది. జి.పి.ఎస్. ట్రాకింగ్ సిష్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఇప్పటికే ఆశాఖ ద్వారా ప్రభుత్వం కోనుగోలు చేసింది. కానీ ఇప్పటికీ మత్స్యకారులకు ఈ ఎక్విప్‌మెంట్లు ఇవ్వడానికి మీనమేషాలు లెక్కపెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఈ సమాగ్రిని మత్స్యకారులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా సేకరించిన సామాగ్రి ఇప్పటికీ ఆశాఖ దగ్గరుంది కానీ వాటిని మత్స్యకారులు ఇవ్వకోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. మావంతుగా మా నాయకులను కొంత మందిని అప్రమత్తం చేసి కొన్ని బొట్లు ఇప్పటికే గాలింపు పంపండం జరిగింది. మావంతు మేము కృషి చేస్తున్నాం. అధికారులు కూడా వెంటనే గట్టి చర్యలు తీసుకోని వారిని కాపాడాల్సిందిగా కోరుచున్నామని అవసరమైతే మిలటరీ వారి సహాయం తీసుకోని అయినా బోటు ఆచూకిని కనిపెట్టాలని మాజీమంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మత్స్యకారులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి ప్లీనరీ పై సన్నాహక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల జూలై 5 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 8, 9 తేదీల్లో మంగళగిరి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరగనున్న రాష్ట్ర స్థాయి ప్లీనరీ విజయవంతం చేయాలని పట్టణంలోని నాయకులు వై సీ పీ కా ర్యకర్తలతో సన్నాహక సమావేశం ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇ వైయస్ జగ న్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ ఫలాలు అభివృద్ధిని ప్రజ ల్లోకి తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆయన సూచిం చా రురాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలైనా ఎస్సీ ,ఎ స్టీ ,బీసీ ,మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదలకు వైయస్ జగన్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చే సి వారి జీవితాల్లో వెలుగు నింపిందన్నారు. ఈ జరగ బోయే రాష్ట్రస్థాయి క్లీనర్ ఈ సమావేశాలకు నియోజ కవర్గం నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు వివిధ హెూదాల్లో ఉన్నటువంటి వైసిపి శ్రేణులు తరలి వెళ్లాలని సూచించారుఈసమావేశంలో కంచికచర్ల మండల -పట్టణ కన్వీనర్లు , జెడ్ పి టి సి ,ఎం పి పి , పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు -కార్యకర్తలు పాల్గొన్నారు .

## రెండో రోజు అన్నా క్యాంటీన్ ఆహార పదార్థాలను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్ శ్రీ రాం సుబ్బారావు చినబాబు



జగ్గయ్యపేట జూలై 5 ప్రజాపాలన ప్రతినిధిరాష్ట్ర వ్యా ప్తంగా తెలుగుదేశం పార్టీఅన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించిన నేపథ్యంలో జగ్గయ్యపేట పట్టణంలో కూడా సోమవారం లాంఛనంగా ప్రారంభించారు మం గళవారం రెండో రోజు శ్రీ రామ్ సుబ్బా రావు చేతుల మీదుగా ఆహార పదార్థాలను అన్నారు వడ్డించారు పేదలు, పల్లె ప్రాంతాల నుండి వచ్చే కార్మికులు ,బా టసారులు ఆకలి తీర్చేందుకు ఇది ఎంతగానో ఉప యోగపడుతుందని ఆయన అన్నారుఈ కార్యక్ర మంలో శ్రీరాం చిన్నబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ సామినే ని మనోహర్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు బొందుల బాలా జీ సింగ్, కొర్రకూటి సైదులు తదితరులు పాల్గొన్నారు

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు ఆదూరిఇందిర చైర్మన్ సీతారామరాజు



చందర్లపాడు జూలై 5 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మంగళవారం తెరు చుకున్నాయి మంగళవారం బడి గంట మోగింది మొ దటి రోజే జగనన్న విద్యా కానుక కిట్లను రాష్ట్ర వ్యా ప్తంగా అమలు చేసే దిశగా జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది దీనిలో భాగంగా చందర్లపాడు మండలం ల క్ష్మీపురం ఎం పి యు పి పాఠశాల లో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థినీ విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర విద్యా కమిటీ చైర్మన్ సీతారామరాజుగ్రామ సర్పంచ్ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు పంపిణీ చేసిన వస్తువులలో పుస్తకాలు, బ్యాగులు, తదితర వస్తువులు ఉన్నాయి.

## పేదవాడి కడుపు నింపడానికి ముందుకు వస్తున్న అన్న దాతకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జులై 5 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో రైతుపేట తెదేపా పార్టీ కార్యాలయం నందు మంగళవారం నందిగామ,కంచికచర్ల, తెలుగుదేశం పార్టీ మండలాల సమావేశంలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, మహిళ నేతలు,తెదేపా నేతలు, పార్టీ కార్యకర్త లు, అభిమానులతో కలసి మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని మాట్లాడుతూఅన్న క్యాంటీన్ల ద్వారా పేదవాడికి పట్టెడన్నం పెట్టడానికి ముందుకు వస్తున్న దాతలకు పేరు పేరునా హృదయపూ ర్వక అభినందనలు తెలిపారు. అన్నా క్యాంటీన్ ను ప్రారం భించే తేదీ త్వరలో ప్రకటిస్తామని ఆమె తెలిపారుఈ నెల 9వ తేదీ కంచికచర్ల మండలం పరిటాల గ్రామం తెలుగుదేశం పార్టీ పైలాన్ వద్ద నిర్వహించబోవు రైతు పోరు కార్యక్రమం కనీవిని ఎరుగని విధముగా దిగ్వి జయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చా రు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినుకొండ మాలమహానాడు పట్టణ యూత్ అధ్యక్షుడిగా కీర్తిపాటి రామారావు



పల్నాడు జిల్లా.నరసరావుపేట.జూలై 5.(ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక వినుకొండ పట్టణంలో జరిగిన ఒక సమావేశం లో నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పట్టణ మాలమహానాడు యూత్ అధ్యక్షుడిగా కీర్తిపాటి రామారావు కి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కొండ్రు విజయ్ చేతుల మీదగా నియామక పత్రం అందచేయటం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని మాలలు మరియు పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పనిచేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో పనిచేసే యువతను ఏకతాటిపైకి తెస్తూ %ాజ% వర్గీకరణ కు వ్యతిరేకం గా రాష్ట్ర మరియు జాతీయ కమిటీ పిలుపు మేరకు పనిచేయాలని ఆదేశించటం జరిగినది. ఈ సమావేశం లో నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కొమ్మతోటి కృపారావు, పట్టణ అధ్యక్షులు బేతం దేవానంద్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కనమాల అంకారావు, శావల్యాపురం మండల అధ్యక్షులు మాలప్రోలు ప్రకాష్, నరసరావుపేట నియోజకవర్గ సెక్రెటరీ జక్కాల జాన్ ప్రకాష్, కోతి బుల్లి బాబు పాల్గొన్నారు.

# అవినీతిలేని స్వచ్ఛమైన పాలన జగనన్నతోనే సాధ్యం

### సెంట్రల్ లో 85 శాతం కుటుంబాలకు నవరత్నాలతో లబ్ధి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోనే ఆదర్శ పాలనకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 32 వ డివిజన్ - 232 వ వార్డు సచివాలయం పరిధిలోని శాంతినగర్లో మంగళవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు సచివాలయ పరిధిలోని 1,907 గృహాలలో, 413 గడపలను సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం అనేది నిరంతర కార్యక్రమమని వెల్లడించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధి, వారి వ్యక్తిగత జీవితాల్లో ఆర్థికంగా, సామాజికంగా కలిగిన మార్పును అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలతో 85 శాతం మంది ప్రజలు ఆనందంగా ఉన్నామని తెలియజేయడం జగనన్న సంక్షేమపాలనకు నిదర్శమని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు, పాలకులు సైతం వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల విధానాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నారని కొనియాడారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాజు, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు శ్యామ్, త్రివేణిరెడ్డి, సువర్ణరాజు, మాల్యాద్రి, వెంకటేశ్వరరెడ్డి, ఆదిరెడ్డి, భోగాది మురళి, ఇసరపు రాజారమేష్, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 5 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగనన్న విద్యా కానుక కిట్లను శాస న సభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు విద్యా ర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డని , కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లను తీర్చిదిద్ది - ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచి త విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుం ద ని , పేద విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల చదు వులు భారం కాకూడదనే ఉద్దేశంతోనే వారికి అమ్మ ఒ డి పథకం కింద ఆర్థిక సహాయం అందజేయడంతో పా టు , వారి పిల్లలకు అవసరమైన స్కూల్ బ్యాగ్స్ -బు క్స్- టై- బెల్టు -షూ లతో పాటు వారికి అవసరమైన అన్ని వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా సమకూ రుస్తుందని , పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ది అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో నగర పంచాయతీ ఇన్చార్జ్ చైర్మన్ , కమిషనర్ , ఎం ఈ ఓ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పేరెం ట్స్ కమిటీ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులు , విద్యార్థుల తల్లి దండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొ న్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన మూడవ వార్డు కౌన్సిలర్ షేక్ ఖాలిక్



నందిగామ జూలై 5 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో ని ఎం జి హెచ్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో జగనన్న విద్యాకనుక కిట్లను విద్యార్థినీ విద్యా ర్థులకు ఆ వార్డు కౌన్సిలర్ ఖాలిక్అం దజేయ డం జ రిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభు త్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచి త విద్యను అందించడానికి ముఖ్యమంత్రి వైయస్ జ గన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేసిందని ఆయన పే ర్కొన్నారుఈ కార్యక్రమంలో మూడో వార్డు ఇంచార్జ ఆరిఫ్ స్కూల్ టీచర్లు మరియు వైసిపి నాయకులు కా ర్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేతి వెంకన్న స్వామి ఆలయ అభివృద్ధికి రూ.51 వేల 116లు విరాళమిచ్చిన రామిశెట్టి కొండలరావు

### దాతృత్వాన్ని ప్రశంసించిన జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు



సత్తెనపల్లి:ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామంలో స్వయంభువుగా వెలిసిన నేతివెంకన్న స్వామి ఆలయ అభివృద్ధికి నరసరావుపేట పట్టణ ప్రముఖులు రామిశెట్టి కొండలరావు రూ 51 వేల 116 లు విరాళాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబుకు అందజేశారు. మంత్రి వర్యుల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబటి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు దాతలు స్పందించి సహకరిస్తే ఆలయాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు .రామిశెట్టి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్పోరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పులిబండ్ల అశోక్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

## అధ్యాపకుల పేపర్ వాల్యుయేషన్ డబ్బు జమ ఎప్పటికీ?




నందిగామ జూలై 5 ప్రజాపాలన ప్రతినిధి: ఇంటర్మీ డి యట్ ప్రశ్నా పత్రాల మూల్యాంకనం పూర్తయి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఆ మూల్యాంకన చేసి న అధ్యాపకులకు పేపర్లకు సంబంధించిన రెమ్యున రేషన్ అందలేదని అధ్యాపకులు వాపోతున్నారు వీటి కోసం చాలా మంది ఎదురుచూస్తూ ఉన్నారు ఈ మూల్యాంకనం చేసిన అధ్యాపకులలో చాలామంది ప్రైవేటు అధ్యాపకులు తక్కువ జీతంతో పని చేస్తున్న టువంటి వారు లేకపోలేదు వీరికి ఆమూల్యాంకన ఒక నెల కుటుంబ అవసరాలకు సరిపోతాయని పడిగా పులు కాస్తున్నారు ఎండాకాలంలో ప్రైవేటు అధ్యాప కులకుఆయా కళాశాలల యాజమాన్యాలు జీతాలు చెల్లించరు ఎండాకాలంలో వారి కుటుంబానికి ఈ మూల్యాంకన రుసుమే వారికి ఆధారం కనుక ప్రభు త్వం ఈ సమస్యను పరిష్కరించి మూల్యాంకన రు సుము వారికి చెల్లించాలని కోరుకుంటున్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ జయరామ్



నందిగామ జులై 5 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో ని మూడో వార్డులో మున్సిపల్ కమిషనర్ జయరామ్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు ఈ కార్యక్రమం లో భాగంగా రోడ్లమీద గుంతలు ఏర్పడిన నేపథ్యంలో ప్యాచ్ వర్క్ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచిం చారు వర్షాకాలం కావడంతో దోమల మందు పిచికారి చేయించారు వార్డులోని ప్రజలను ఏవైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 06, జులై 2022

# సర్కారీ చదువులకు సంకెళ్లు

మంత్రుల అలసత్వం, అధికారుల అత్యుత్సాహం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకూడదనే రాజకీయ నిర్ణయం... ఇవే ప్రభుత్వం తీసుకువస్తున్న పాఠశాల విద్యా సంస్కరణలకు ప్రాతిపదికలు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 30వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయకపోవడం మాత్రమే కాదు మొత్తానికి మొత్తం మిగులు చూపించాలనే ప్రయత్నం కూడా గట్టిగా జరుగుతున్నది. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ వివిధ సందర్భాల్లో ఇచ్చిన వెసులుబాటులు నామమాత్రమే. విధానపరమైన నిర్ణయాలలో ఎటువంటి మార్పు ఉండదని మంత్రి తెగేసి చెప్పారు. ప్రాథమిక పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా కుదించి 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలకు బదిలీ చేయడం, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 6, 7, 8 తరగతులను తొలగించి ప్రాథమిక పాఠశాలలుగా కుదించడం, ఉన్నత పాఠశాలలలో సమాంతర మాధ్యమ విభాగాలను రద్దుచేయడం, ఆచరణలో తెలుగు, ఉర్దూ మాధ్యమాలను రద్దు చేయడం, తమిళ్, ఒరియా, కన్నడ వంటి మైనర్ మాధ్యమాలను రద్దుచేయడం వంటి విధానపరమైన నిర్ణయాలలో ఎటువంటి మార్పు లేదు. ఇక విధానేతర నిర్ణయాలలో%--% మొదట పెంచుతామన్న ఒక వారంలో ఉపాధ్యాయులు బోధించవలసిన పీరియడ్స్ గరిష్ఠ పరిమితిని మంత్రిగారు కాస్త తగ్గించడానికి అంగీకరించారు. హామీ జీవోగా మారేసరికి ఎన్ని మలుపులో చెప్పలేం. ఉన్నత పాఠశాలలలో హెచ్.యంబీ పి.డి పోస్టులను కొనసాగిస్తామని మంత్రిగారు అంగీకరించారు. కాని 6 నుంచి 10 వరకు తరగతులు ఉన్న ఉన్నత పాఠశాలలలో ప్రస్తుతం ఉన్న కనీస పోస్టులు 9 కొనసాగిస్తామని హామీ ఇవ్వలేదు. ఉన్నత పాఠశాలలకు అదనంగా 3, 4, 5 తరగతులు కలుస్తున్న దగ్గర కనీసం ముగ్గురు ఉపాధ్యాయులను అదనంగా ఇస్తామని హామీ ఇవ్వలేదు. విషయాన్ని జీవోల వారీగా పరిశీలిద్దాం. గత సంవత్సరం డిసెంబరు 24న జీవో 84 ఇచ్చారు. ఇది 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాల నుంచి ఒక కిలోమీటరు దూరపరిమితిలో ఉన్న ఉన్నత పాఠశాలలకు బదలాయించే అవకాశం కల్పిస్తుంది. అదే రోజు జీవో 85 ఇచ్చారు. దీని ద్వారా 3, 4, 5 తరగతుల విద్యను ఆవాస ప్రాంతం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు కూడా బదలాయించడానికి అవకాశం ఏర్పడింది. ఈ రెండు జీవోలు బాలలకు ప్రాథమిక విద్యను దూరం చేస్తున్నాయి. ఇంకా, జూన్ 10వ తేదీన జీవో నెంబరు 117 ఇచ్చారు. ఈ జీవో సమాంతర మాధ్యమానికి, మైనరు మాధ్యమాల కొరకు ప్రత్యేక సెక్షన్ల ఏర్పాటుకు ఇంతవరకు ఉన్న అవకాశాలను ఆచరణలో రద్దుచేస్తుంది. ఇంకా ఈ జీవో తరగతి గదిలో విద్యార్థుల గరిష్ఠ పరిమితిని, వారంలో ఉపాధ్యాయులు బోధించాల్సిన పీరియడ్ల గరిష్ఠ పరిమితిని పెంచివేసింది. అందుకే ఈ జీవోలపై ఇటు విద్యార్థి సంఘాలు, అటు ఉపాధ్యాయ సంఘాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యారంగ సంస్థలు బలమైన ఉద్యమాలకు సిద్ధం అవుతున్నాయి. మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్య 1 నుంచి 5వ తరగతి వరకు అన్న విషయం తెలిసిందే. ఇప్పుడు అక్కడ కూడా పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నారు. అయితే అందుకు సంతోషించాలో, బాధపడాలో అర్థం కావడం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, వాటినుంచి 3, 4, 5 తరగతులను తొలగిస్తున్నారు. దీని వలన 3, 4, 5 తరగతుల విద్యార్థులకు పాఠశాల దూరమవుతుంది. ఇక పూర్వ ప్రాథమిక విద్యా బోధన కోసం తగిన అర్హతలు, శిక్షణ కలిగిన ఉపాధ్యాయులను నియమించడం లేదు. అంగన్ వాడీ వర్కర్లకు ఆ బాధ్యత అప్పజెప్పుతున్నారు. 1, 2 తరగతులు బోధించడానికి ఒక యస్.జి.టి మాత్రమే ఉంటాడు. అలాంటప్పుడు ఈ ఫౌండేషన్ పాఠశాలల్లో అందగల విద్యా ప్రమాణాల గురించి ఏం మాట్లాడగలం? ఇంకా, ప్రాథమికోన్నత పాఠశాలలు చాలా వరకు నష్టపోయే పరిస్థితి కనిపిస్తుంది. ఈ జీవో కింద చాలా ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా కుదిస్తారు. 6, 7, 8 తరగతులు చదివే అమ్మాయిలు చదువు కొనసాగించడానికి ఇతర గ్రామాలలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. చాలా సందర్భాల్లో తమ ఆవాస ప్రాంతం నుండి కనీసం పది కిలోమీటర్లు నడవవలసి ఉంటుంది. ఇది బాలికా విద్యకు ప్రతికూలమైన నిర్ణయం.

జూన్ 10వ తేదీన ఇచ్చిన జీవో 117 అనేక విషయాలతో కూడుకుని ఉంది. దీని ఫలితంగా ఉన్నత పాఠశాలలలో తలెత్తే సమస్యలను అర్థం చేసుకోవడానికి కొన్ని ఉదాహరణలు ప్రస్తావించాలి. ఒక సందర్భం చూద్దాం. ఒక ఉన్నత పాఠశాలలో రెండు మాధ్యమాలు ఉంటే, 2017 ప్రసన్న కుమార్ కమిటీ నివేదిక ప్రకారం, మొదటి మాధ్యమానికి 9 పోస్టులు, రెండవ మాధ్యమానికి అదనంగా నాలుగు సబ్జెక్టు పోస్టులు ఇస్తున్నారు. ఇది ఇప్పటివరకు ఉన్న విధానం. వేలాది ఉన్నత పాఠశాలలలో తెలుగు, ఉర్దూ వంటి సమాంతర మాధ్యమాలు, తమిళ, ఒరియా వంటి మైనరు మాధ్యమాలు ఉన్నాయి. ఈ 117 జీవో ద్వారా సమాంతర, మైనరు మాధ్యమాలను రద్దుచేస్తూ ఆ మాధ్యమాలకై కేటాయించిన నాలుగు పోస్టులూ అవసరం లేదని పరిగణిస్తున్నారు. ఆ విధంగా సుమారు పది వేల ఉపాధ్యాయ పోస్టులను మిగులు తేలుస్తున్నారు. అయితే, మాధ్యమాలు రద్దయినా విద్యార్థులు ఆ పాఠశాలల్లోనే కొనసాగుతారు. వారిని ఏం చేయాలి? రెండు సెక్షన్ల విద్యార్థులను ఒక్క సెక్షన్‌లో కూర్చోబెట్టడం దీనికి పరిష్కారంగా ప్రభుత్వం భావించింది. సెక్షన్‌లు తగ్గించినప్పుడు సెక్షన్‌లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. అందుకే సెక్షన్‌లో ఉండగల విద్యార్థుల గరిష్ఠ సంఖ్యను ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విభాగాలలో వరుసగా 30, 35, 40 నుంచి 45, 52, 60కి పెంచారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 'విద్యాహక్కు చట్టం 2009' క్రిందకు వస్తాయి. విద్యాహక్కు చట్టం ప్రకారమే గతంలో సెక్షన్ గరిష్ఠ పరిమితిని 30, 35గా నిర్ణయించారు. మరి ఇప్పుడు దానిని 45, 52గా మారిస్తే అది చట్ట విరుద్ధం అవుతుంది. బాధితులు కోర్టుకు వెళ్ళే అవకాశం ఉంటుంది. అప్పుడు 'కథ అడ్డం తిరిగితే అట్నుంచి నరుక్కొస్తార'నుకోవాలి. 9, 10 తరగతులలో సెక్షన్ గరిష్ఠ పరిమితి 60 నిర్దేశించారు. ఇది సమగ్ర శిక్షా అభియాన్ నిబంధనలకు విరుద్ధం. అంతేకాదు, తరగతి గదిలో 60 మంది కూచుంటే చివర కూచున్న వారికి బోర్డు కనిపించదు, పాఠం వినిపించదు. అల్లరి ఎవరు చేస్తున్నదీ టీచరుకు తెలియదు. విద్యార్థుల నమోదు గణనీయంగా కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఈ జీవో 117 వలన తీవ్రంగా నష్టపోతాయి. అన్ని ఉన్నత పాఠశాలలలో 3, 4, 5 తరగతులు కలపడం లేదు. విలీనాలు లేని, వందలాది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల (6 నుంచి 10 తరగతులు) నుంచి ఒక ఉదాహరణ తీసుకుందాం. 2017లో ప్రసన్న కుమార్ కమిటీ సిఫారసులు మేరకు ఇచ్చిన జీవో 29, సవరణ జీవో 42 ప్రకారం 561-600మంది విద్యార్థులున్న ఏక మాధ్యమ ఉన్నత పాఠశాలలో ఒక హెచ్.ఎమ్, ఒక పి.డి పోస్టులతో కలిపి 23 పోస్టులు మంజూరు చేసేవారు. ఇందులో రెండవ మాధ్యమం ఉంటే 8 పోస్టులు అదనం. అంటే మొత్తం 31 పోస్టులు. మరి ఇప్పుడు 117 జీవో కారణంగా రెండవ మాధ్యమం ఉండబోవడం లేదు. ఈ జీవో ప్రకారం, 600 మంది విద్యార్థులున్నందుకు సెక్షన్‌కు 60 మంది చొప్పున 10 సెక్షన్‌లను ఏర్పాటు చేస్తారు. అంటే తరగతికి రెండు సెక్షన్‌లు అనుకోవచ్చు. రెండు తరగతులలో మూడవ సెక్షన్ కూడా ఏర్పాటు చేశారనుకుందాం. అంటే ఆ పాఠశాలలో 12 సెక్షన్‌లు ఉంటాయి. 12 సెక్షన్‌లున్న ఆ పాఠశాలకు జీవో 117లో ఇచ్చిన పట్టిక ప్రకారం ఒక హెచ్.ఎమ్, ఒక పి.డి.లను కలుపుకుని 15 పోస్టులు వస్తాయి. అంటే 600 నమోదు ఉన్న ఉన్నత పాఠశాలల్లో పోస్టులు 31 నుంచి 15కి తగ్గిపోతాయి. ఈ కారణంగా విజయవంతంగా నడుస్తున్న ఈ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు అడుగంటిపోతాయి. ఈ జీవో 117 ప్రభుత్వ విద్యకు ఉరితాడే! గత మూడేళ్లుగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కొరకు పోరాడని ఉపాధ్యాయ వర్గం ఆ పాపాన్ని ఇప్పుడు పెరిగిన పనిగంటల రూపంలో ఎదుర్కోవాలి. ఉపాధ్యాయులు వేతన సంతృప్తి కొరకు మాత్రమే కాదు, వృత్తి సంతృప్తి కొరకు, అంటే మెరుగైన బోధనా పరిస్థితుల కొరకు కూడా పోరాడాలని గ్రహించేవరకు విద్యా వ్యవస్థకు నిష్కృతి లేదు.

# సునిశిత మేధావి సర్ థామస్ మన్రో

## నేడు సర్ థామస్ మన్రో 195వ వర్ధంతి సందర్భంగా..







వ్యాపారులుగా వచ్చి మన దేశంలో స్థిరపడి దేశాన్ని దోచుకున్నారు ఆంగ్లేయులు. వారిలో అధిక సంఖ్యాకులు అవినీతిపరులు, అక్రమార్జనాపరులు, అహంకారులు. ప్రజల పట్ల ఏ మాత్రం అభిమానం లేనివారు. కారుచీకట్లలో వెలుగురేఖలవలె కొందరు నిజంగా మన దేశాన్ని ప్రజలను ప్రేమించారు. మనసంస్కృతిపట్ల గౌరవంతో వ్యవహరించారు. ప్రధానంగా తెలుగుప్రజలు మరువరాని తెల్లదొరలలో అగ్రగణ్యుడు సర్‌థామస్ మన్రో. రాయలసీమవానులకు ఆపద్బాంధవుడు మన్రో. "ప్రజల పట్ల నిజాయితీతో కూడిన సానుభూతిగల సునిశిత మేధావి" అని కార్ల్ మార్క్స్ చే ప్రశంసలందుకున్న పరిపాలకుడు సర్ థామస్ మన్రో. సర్ థామస్ మన్రో(27 మే,1761-6 జూలై,1827), స్కాట్లాండుకుచెందిన యోధుడు, అధికారి. ఈయన తండ్రి అలెగ్జాండర్ మన్రో గ్లాస్గో నగరంలో పేరుపొందిన వ్యాపారి. అలెగ్జాండర్ మన్రోఅమెరికాలోనివలస ప్రాంతమైనవర్జీనియాతోవ్యాపారం సాగించేవాడు. ఈయన తల్లి మార్గరెట్ స్టార్క్, ఎడిన్‌బరో విశ్వవిద్యాలయంలో శరీరనిర్మాణ శాస్త్రంలో ప్రొఫెసరైన విలియం స్టార్క్ సోదరి. థామస్ గ్లాస్గో విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు. ఇతడు1789సంవత్సరంలోమద్రాసుపదాతి దళంలో కాడెట్ గా చేరాడు. ఇతడుహైదర్ ఆలీతోను (1780-1783) తరువాతటిప్పు సుల్తాన్‌తోను (1790-1792) తలపడ్డాడు. టిప్పు సుల్తాన్ పతనం తరువాత రాయలసీమ ప్రధాన కలక్టర్ గా నియమించబడ్డాడు. మన్రో తన సైన్యంతో 1800-1807 మధ్య కాలంలో తిరుగుబాటుదారులను నిర్దాక్షిణ్యంగా అణచివేశాడు. థామస్ మన్రో రైతుల పట్ల ఎంతో ఉదారంగా వ్యవహరించాడు. రైత్వారీ విధానంప్రవేశపెట్టి తరతరాల నుండి పాళెగాండ్ర దోపిడీకి గురై అనేక ఇబ్బందుల పాలైన రైతులను ఆదుకున్నాడు. సా.శ. 1804లో కడప జిల్లాకు వరదలు వచ్చినప్పుడుచెరువులను, కాలువలను సకాలంలో మరమ్మత్తు చేయించి పుష్కలంగా పంటలు పండే ఏర్పాటుచేశాడు. 1807లో మన్రో తన పదవికి రాజీనామా చేసి స్వదేశానికి తిరిగివెళ్ళాడు. మన్రో1820జూన్ 8వ తేదీనమద్రాసుగవర్నరుగా తిరిగివచ్చాడు. అతడు పాలించిన ఏడు సంవత్సరాలు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషిచేశాడు. ఇతడుకర్నూలుజిల్లాలో పర్యటిస్తూకలరా వ్యాధి సోకి 1827, జూలై 6వ తేదీన మరణించాడు. మతసహనముబ్రిటిష్ పాలనలోచిత్తూరుకలెక్టర్‌గా పనిచేసిన సర్ థామస్ మన్రో పెద్ద వెండి గంగాళాన్ని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి కానుకగా ఇచ్చాడు. దీనినేమన్రో గంగాళంఅంటారు. నేటికీ స్వామివారికి దీనిలోనే నైవేద్యం పెడతారు. తాడిపత్రిలోనిచింతల రాయస్వామి ఆలయ ఆస్థాన మంటపాన్ని, కళ్యాణ మంటపాన్ని మరమ్మత్తు చేయించాడు. ఆలయంలో సక్రమంగా పూజలు జరిపే ఏర్పాటు చేశాడు. రాయదుర్గంలోనిప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించాడు. ఆలయానికి మాన్యాలిచ్చాడు. రాయలసీమ అభివృద్ధికి తోడ్పాటురాయలసీమ తరతరాలుగా అనావృష్టికి గురియైన ప్రాంతం. ప్రకృతి వైపరీత్యానికి తోడుగా, పిండారీల దోపిడులు, పాళెగాండ్ర దురాగతాలు సీమ ప్రజలను నానా యాతనలకు గురిచేసేవి. అశాంతితో పరితపిస్తున్న ప్రజానీకాన్ని ఆదుకొని, సీమలో శాంతిభద్రతలను నెలకొల్పిన మహనీయుడు మన్రో. దత్త మండలాల కలెక్టరుగా1792లో జరిగిన శ్రీరంగపట్నం సంధి ప్రకారం కడప, అనంతపురం, కర్నూలు, బళ్ళారి నిజాం పాలనలోనికి వచ్చాయి. నిజాం పాలనలో అరాచకం మరింత పెరిగింది. పాలెగాళ్ళ అక్రమాలకు అంతులేకపోయింది. కడపజిల్లాలోని వేముల పాళెగాడు తనను తాను రాజుగా ప్రకటించుకొన్నాడు. కొరవలు, యానాదులు, బేడర్లు, ఎరుకలు గ్రామాలపై బడి దోచుకొసాగారు. అట్టి పరిస్థితులలో 12-10-1800న దత్త మండలాల ప్రధాన కలెక్టరుగా మన్రో నియమింపబడినాడు. అతని క్రింద నలుగురు సబ్ కలెక్టర్లు వుండేవారు. ఆదవాని, హల్పనహళ్ళి, కడప, కంబంలలో వీరి కార్యాలయాలూ వుండేవి. మన్రోకు సహాయంగా మేజర్ జనరల్ డుగాల్డ్ క్యాంబెల్ నాయకత్వంలో ప్రధాన కేంద్రాలలో సైనిక దళాలుండేవి. అనంతపురం డివిజన్ మాత్రం మన్రో అధీనంలో వుండేది. సిద్ధవటంలో వున్న కడప జిల్లా కార్యాలయం 1812లో కడపకు మార్చబడింది. 1828లో కంబం, దూపాడు, కోయిల కుంట్ల ప్రాంతాలను కడప జిల్లా నుండి విడదీసి కర్నూలు జిల్లాగా ఏర్పాటు చేశారు. 1911లో మదనపల్లె, వాయిల్పాడు ప్రాంతాలను కడప జిల్లా నుండి విడదీసి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. సర్ థామస్ మన్రో ఈస్టిండియా కంపెనీ వారి మద్రాసు సైన్యంలో ఒక సైనికుడు. కుటుంబ పరిస్థితుల వల్ల ఉన్నత విద్య పూర్తి చేయలేక, కంపెనీ కొలువులో చేరాడు. జీతం తక్కువైనా సర్దుకొనేవాడు. ఎర్స్ కీన్ అనే మిత్రునికి వ్రాసిన జాబులో యిలా అన్నాడు. భారతదేశానికి వచ్చేదాక నాకు, ఆకలి దప్పులు, అలసట, బీదరికం అంటే ఏమిటో తెలియదు. ఇక్కడ మొదటి రెండూ నాకు అప్పుడపుడు అనుభవంలోకి వస్తుండగా మూడవది మాత్రం నన్ను వెంటాడుతూ వుండేది. మొదటి మూడు సంవత్సరాల కాలంలో రాత్రిపూట తన పుస్తకాలను తలగడగాను, నాలుగు కర్రలపై పరచిన కాంవాస్ గుడ్డ పరుపుగాను, వేసుకొనే కోటు దుప్పటిగాను ఉపయోగించినట్లు, మిత్రునికి 23-7-1789లో వ్యాసిన జాబులో పేర్కొన్నాడు. పదేళ్ళ పాటు సైనికుడుగా మంచిపేరు సంపాదించాడు. రెవిన్యూ విధానాన్ని రూపొందిచుటలో శిక్షణ పొందాడు. 18వ శతాబ్ది చివర ల్యాండ్ సెటిల్‌మెంట్ నిర్వహణకు దక్షిణ కన్నడ ప్రాంతానికి పంపబడినాడు. రైతు బాంధవుడుమన్రో నిజాయితీపరుడు. ప్రజల నుండి, రైతుల నుండి ఎట్టి కానుకలు స్వీకరించే వాడు కాదు. మన్రోకు స్వాతగమివ్వటానికి ఒక గ్రామాధికారి తన గ్రామంలో పెద్ద పందిరి వేయించాడు. అందుకు కూలీలకు పైసా ఇవ్వలేదని తెలుసుకున్న మన్రో, పందిరి వద్దకైనా వెళ్ళక, చెట్టునీడన చిన్న డేరాలో మకాం చేశాడు. రైతుల నుండి పాలు, పళ్ళు కూడా ఉచితంగా తీసుకొనే వాడు కాదు. తన క్రింది అధికారులను కూడా అలాగే వుండనిచ్చేవాడు. రైతుల నుండి ఎక్కువ శిస్తులు వసూలు చేయటం న్యాయం కాదన్నాడు. భూసంబంధమైన చట్టాల ముందు, బీదలు, ధనికులు అన్న తేడా వుండరాదన్నాడు. ఎవరైనా సరే తనకున్న భూమినంతటినీ తనకున్న వనరులతో సాగు చేసుకోవచ్చు నన్నాడు. అంత వరకు గ్రామ ప్రాంతాలలో భూముల మీద వున్న అగ్రవర్ణాల వారి పెత్తనంపై చావు దెబ్బతీశాడు. భూమి ప్రభుత్వ ఆస్తి, నిర్ణీత శిస్తుపై రైతులకు కౌలుకు యివ్వాలని ఆదేశించాడు. రాయలసీమ ప్రాంతంలో తానున్న ఏడేళ్ళకాలంలో మన్రో 2,06,819 పట్టాలను రైతులకు అందజేశాడు. రైతులకు భూమిపై సర్వహక్కులు వుంటాయని ప్రకటించాడు. ఇందువల్ల భూమిసాగు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వాదాయం పెరిగింది. భూస్వాములు రైతులకు అన్యాయం చేస్తున్నట్లు వార్త వచ్చిన వెంటనే వారి వద్దకు వెళ్ళి వారి కష్టసుఖాలను విచారించేవాడు. మైళ్ళ తరబడి కాలినడకన గ్రామాలను చూచేవాడు. పూడిపోయిన చెరువులు కనబడిన వెంటనే పూడిక తీయించే ఏర్పాటు చేసేవారు. ఉదారమైన భూమిశిస్తును ప్రకటించడం మన్రో గొప్పదనానికి నిదర్శనం. రైతు తన ఫలసాయం నుండి 2/3 వంతు మిగుల్చుకొన్నపుడే భూమి విలువైన ఆస్తి కాగలదన్నాడు మన్రో. 1807 లో అన్నిరకాల భూముల మీద 25 శాతం పన్ను తగ్గించాడు. రైతులు తవ్వుకొన్న బావులు, చెరువుల మిద అదనంగా 8 1/3 శాతం పన్ను తగ్గింపుకు సిఫారసు చేశాడు. ఈ విధానాన్ని 1820లో మద్రాసు గవర్నర్ గా చేరిన తర్వాత అమలు చేశాడు. 1807లో మన్రో కలెక్టర్ పదవికి రాజీనామా చేసి లండన్ చేరాడు. మద్రాసు ప్రభుత్వం రైత్వారి విధానాన్ని రద్దు చేసి గ్రామీన శిస్తు విధానాన్ని అమలుపరచింది. శిస్తు ఒక సంవత్సరం నుండి మూడేళ్ళపాటు వసూలు చేసే హక్కు గ్రామపెద్దకు లభించింది. మరల అగ్రవర్ణాల ఆధిపత్యం మొదలైంది. 1820లో మద్రాసు గవర్నర్ గా వచ్చిన మన్రో పాత విధానాన్నితిరిగి అమలు చేశాడు.

**అరాచకానికి అడ్డుకట్ట**

ఆ కాలంలో రాయలసీమలో 80 మంది పాలెగాళ్ళుండేవారు. వారిలో కడప జిల్లాలోని వేముల, చిట్వేలి, పోరుమామిళ్ళ, నరసాపురం, అప్పిరెడ్డిపల్లి, ఉప్పులూరు, కమలాపురం పాలెగాళ్ళు ముఖ్యులు. వీరు నిరంకుశులు. గ్రామాలను దోచుకునేవారు. బందిపోట్లుగా వారి అనుచరులుండేవారు. హైదరాలి, నిజాం, గోల్కొండ నవాబులు కూడా వారిని అరికట్టలేకపోయారు. మన్రో తీవ్ర చర్యలతో వీరి ఆట కట్టించాడు. పాలెగాళ్ళను, కావలి వాళ్ళను కఠినంగా శిక్షించాడు. అరాచకంగా వున్న రాయలసీమ జిల్లాల్లో జిల్లా కోర్టులు, పోలీసు యంత్రాంగాలు ఏర్పాటు చేశాడు. మన్రో కఠినచర్యల వల్ల సుస్థిరమైన పాలన ఏర్పడింది. పాలనాపరమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. 1813 లో ఛార్టర్ చట్టానికి సంబంధించిన పార్లమెంటు కమిటీ ముందు సాక్ష్యమిస్తూ, భారతదేశ సంస్కృతిని అనుసరించటం వల్ల ఇంగ్లండు లాభపడుతుందన్నాడు. భారతీయులు తయారుచేయు వస్తువుల నాణ్యత, ఐరోపాతో సమానమైనదన్నాడు. భారతీయ ప్రజల పట్ల, మేధావుల పట్ల, చేతి వృత్తుల వారిపట్ల ఎంతో గౌరవముండేది. భారతీయులు తెలుగు, ఇంగ్లీషు భాషలు నేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందటానికి వీలుగా జిల్లా తాలూకా స్థాయిలో పాఠశాలలు నెలకొల్పారు. 1805 నాటికే మన్రో తెలుగు వ్రాయను, చదవనూ నేర్చుకొన్నాడు. రాయలసీమ రైతులతో ఆయన తెలుగులో మాట్లాడేవారు. తన క్రింది అధికారులు కూడా విధిగా తెలుగులోనే వ్యవహరించాలని ఆదేశించాడు. సి.పి.బ్రౌన్ ఆయన మాటలనెంతగానో గౌరవించేవాడు.

**తెలుగు వారికి పదవులు**

మన్రో భారతీయులను పెద్ద పదవులలో నియమించాడు. ధర్మవరం ప్రాంతం వాడైన, దేశాయి నారాయణప్పను 800 రూపాయల నెల వేతనంపై మద్రాసు రెవిన్యూ బోర్డు దివానుగా నియమించాడు. మైసూరు దివాన్ పూర్ణయ్య వద్ద శిక్షణ పొందిన బచ్చేరావు కార్యదక్షతను గుర్తించి కడప తాలూకాలోని పుట్టంపల్లె, పులివెందుల తాలూకాలోని ఇడుపులపాయ గ్రామాలను జాగీరుగా యిచ్చాడు. గండి క్షేత్రంలోని ఆలయం దర్శించాడు. మరణంసర్ థామస్ మన్రో, కలరా సోకిపత్తికొండవద్ద 06-7-1827న మరణించాడు. ఆయన శరీరాన్నిగుత్తిపట్టణంలోని యూరోపియన్ శ్మశానవాటికలో ఖననం చేశారు. అయితే తరువాత ఆ మృతదేహాన్ని వెలికితీసి మద్రాసులోని సెయింట్ జార్జి కోటలోని సెయింట్ మేరీస్ చర్చి ఆవరణలో సమాధి చేశారు. ఆయన పేరు నేటికీ గుత్తిలో సత్రం ఉంది. రాయలసీమ రైతుల పాలిట పెన్నిధిగా ప్రశంసింపబడిన మన్రో శిలా విగ్రహాన్ని పత్తికొండ తాలూకా కార్యాలయం ఎదుట స్థాపించారు.

**డా ముచ్చుకోట. సురేష్ బాబు, అధ్యక్షులు, గౌతమ్ బుద్ధ అభివృద్ధి సమాఖ్య**

# అదీ యుద్ధమే !



వృక్షాలు కూలిపోయాయి
పక్షులింకా
పాటల్ని వెతుక్కుంటూ
నీడల చుట్టూ తచ్చాడుతూనే వున్నాయి

నదులు ఇంకిపోయాయి
మోకాళ్ళ మీద వంగి
నాలుకతో మూతిని నాక్కుంటూ
మేకపిల్లల గుంపొకటి
నీళ్ళ అలికిడి కోసం చూస్తోంది

ఇళ్లు ధ్వంసమైపోయాయి
గోడలింకా
మొండిగా నిలబడి
నేలను కాళ్ళ కింద దాచుకుంటున్నాయి
రోడ్లు శిథిలమైపోయాయి
మళ్ళీ ఇప్పట్లో చిగురించేలా లేవు
క్షతగాత్రుల కోసం వచ్చిన వాహనం
బురదలో ఇరుక్కుపోయింది
జీవితం రొదలో
ప్రపంచం యుద్ధాన్నెప్పుడో మరిచిపోయింది

సైనిక పటాలాలు రాలిపోయాయి
ఆయుధాలు మాత్రం
గురి చూసి పేల్చే చేతుల కోసం
ఎదురుచూస్తూనే వున్నాయి

తెలుసా -
నిరీక్షణా యుద్ధమే
కలలు బతికుండడం కూడా !

**- సాంబమూర్తి లండ**

## నూతన కమిషనర్ కు స్వాగతం పలికిన లైసెన్స్ ఇంజనీర్స్, అండ్ సర్వేయర్స్



నరసరావుపేట. జూలై 5.(ప్రజాపాలన.ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ ల బదిలీలో భాగంగా నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి బదిలీ అయిన విషయం తెలిసిందే ఆయన స్థానాన్ని భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవీందర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఈ నేపథ్యంలో నూతన కమిషనర్ డి రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట పట్టణానికి చెందిన పలువురు లైసెన్స్ ఇంజనీర్లు సర్వేయర్స్ మున్సిపల్ అధికారులు కలిసి అయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. కమీషనర్ రవీందర్ ఆద్వర్యంలో నరసరావుపేట పురపాలక సంఘం పట్టణాభివృద్ధి మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా లైసెన్సుడ్ ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మసాని కమలాకర్ రెడ్డి, ఇంజనీర్ బొందిలి శ్రీనివాస సింగ్, ఆవుల రామకృష్ణా రెడ్డి, బలుసుపాటి వెంకట నారాయణ, లక్ష్మి కాంత్, కరీమ్, నరేంద్ర, చంద్ర శేఖర్, అనిల్,

## నూతన బాధ్యతలను చేపట్టిన మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన ఏపీ బీసీ ఐక్యవేదిక



నరసరావుపేట. జూలై 5.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డి రవీంద్ర ని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన ఏపీ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అట్లూరి బాలసుబ్రమణ్యం మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి కటారు శివరామకృష్ణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల ల వెంకటేష్ రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంది లి శ్రీనివాస్ సింగ్ మరియు రాష్ట్ర కోశాధికారి వేమవరపు శ్రీనివాసరావు మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవర్ల వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీవో మరియు రాష్ట్ర సలహాదారులు షేక్ పీర్ కాసిం రిటైర్డ్ ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపాలన రాజుపాలెం : మండలంలో విలేఖర్ల నూతన కార్యవర్గాన్ని మంగళవారం నూతనంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా కూరపాటి నరసింహారావు (దాస్), అధ్యక్షులుగా వసంతపు తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా బోడపాటి రాఘవేంద్రరావు, సెక్రటరీ నంబూరి సైదారావు, జనరల్ సెక్రటరీ మామిడి మహేష్, కోశాధికారి పాశం నాగార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా బొందలపాటి ప్రేమ్ దాస్, దంతాల ముసలయ్య, సభ్యులుగా చెరుకూరి సూర్యం, భూక్యా ఆంజనేయులు నాయక్, భూక్యా వెంకటేశ్వర్లు నాయక్, పాములు నాగు, దంతాల సాంబశివరావు.

## కార్మిక సంఘాల అభిప్రాయం తదుపరి గుర్తింపు యూనియన్ కొరకు ఎన్నికల ప్రక్రియ

**ఏ.రాణి జాయింట్ కమీషనర్ లేబర్ విజయవాడ**



గుంటూరు. జూలై 5.(ప్రజాపాలన ప్రతినిధి): విజయవాడలో జాయింట్ కమీషనర్ లేబర్ మరియూ వెల్ఫేర్ వద్ద విద్యుత్ రంగంలో ఉన్న అన్ని యూనియన్లు మరియూజెన్ కో ట్రాన్స్కో అధికార ప్రతినిదుల తో సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని యూనియన్ల ప్రతినిధులనుద్దేశించి జాయింట్ కమీషనర్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మిక సంఘాల సమన్వయంతోనే "గుర్తింపు సంఘం"ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది అని, ప్రతి ఒక్క యూనియన్ తరుపున ఇద్దరు ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలియజేయండి అని పేర్కొన్నారు. తదుపరి అన్ని యూనియన్ ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. ముఖ్యంగా ఎక్కువ యూనియన్లు కార్మిక సంఘాలు ఎన్నికలకు సిద్ధం చేయమని కోరారు.

## మున్సిపల్ చైర్పర్సన్ మండవ వరలక్ష్మిని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ జులై 5 ప్రజా పాలన ప్రతినిధి: గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ వరలక్ష్మిని వారి స్వగృహంలోమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యకలుసుకొని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఆమె త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రజాక్షేత్రంలోకి రావాలని మనోధైర్యం తెలియచెప్పినారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ప్లీనరీని విజయవంతం చేద్దాం



సత్తెనపల్లి:ప్రజాపాలన :నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈనెల 8, 9 తేదీల్లో జరుగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని రాష్ట్ర జలవనుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో ప్లీనరీ విజయవంతానికై జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్ష వహించారు. ప్లీనరీ నియోజకవర్గ పరిశీలకులుగా పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బా చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిప్లీనరీ సమావేశ ప్రాంతానికి సత్తెనపల్లి నియోజకవర్గం అందుబాటులో ఉంటుందని అత్యధిక మందిని ఇక్కడి నుంచి సరైన సమయానికి తరలించేందుకు మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని సూచించారు. వాహనాల ఏర్పాటు, భోజనాలు, కార్యకర్తలు తరలింపు తదితర అంశాలకు సంబంధించిన కమిటీలకు ఆయన బాధ్యతలు అప్పగించారు. దూరంగా ఉన్న మండలాల నుండి ఏ సమయానికి వాహనాలు బయలుదేరాలో సమయాన్ని నిర్దేశించారు. ప్రతి నాయకుడు విజయవంతానికి చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఇది మనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని వివరించారు .ప్రతి గ్రామంలో నుండి తప్పనిసరిగా ప్లీనరీ సమావేశానికి వాహనాలు తరలి వెళ్లాలని ఆయన ఆదేశించారు. ప్లీనరీ నియోజకవర్గ పరిశీలకులు, పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో అత్యంత క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు ఉన్నారని మీరు దృష్టి సారిస్తే అత్యధిక మందని తరలించడం పెద్ద కష్టమైనపనేమీ కాదన్నారు. గ్రామ ,మండల నియోజకవర్గ స్థాయి నాయకులకు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రూరల్ మండలం కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ముప్పాళ్ళ నాయకులు ఎంజీఆర్ లింగారెడ్డి,కళ్ళం భాస్కర్ రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి,కట్టా సాంబయ్య, అచ్యుత శివప్రసాద్, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి ,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సిరిగిరి గోపాలరావు, అవ్వారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నూనెల తయారీదారులపై పల్నాడు జిల్లా కలెక్టర్ ఉక్కుపాదం మోపాలి

**డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ డిమాండ్**



నరసరావుపేట. జూలై 5.(ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక నరసరావుపేట కేంద్రంగా వివిధ రాష్ట్రాలకు సరఫరా అవుతున్న కల్తీ నూనెలపై పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గారు ఉక్కుపాదం మోపి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు.మంగళవారం స్థానిక నరసరావుపేటలోని డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆయిల్ మిల్లులలో వంటనూనెలు విపరీతంగా కల్తీలు చేస్తూ వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారని తక్షణమే సంబంధిత ఆయిల్ మిల్లులపై తనిఖీలు నిర్వహించి అక్రమ మరియు కల్తీ నూనెలు తయారుచేస్తున్న వ్యాపారులపై జిల్లా పౌరసరఫరాల శాఖఅధికారులు మరియు కొలతలు తూనికలు,లీగల్ మెట్రాలజీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టేలా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గారు ఆదేశించాలని ఆయిల్ మిల్లులలో వివిధ రకాల బ్రాండ్లతో కల్తీ నూనెలు తయారుచేసి విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం సాగిస్తున్న వ్యాపారులపై మరియు జంతువుకొవ్వునుండి తీసిన నూనెలు మరియు కోళ్ళ చర్మం నుండి తీసిన నూనెలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎక్కువగా ఉపయోగిస్తున్నట్లు సమాచారముందని ఇటువంటి ఆహార పదార్థాలు తీసుకున్నప్రజలు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులవుతున్నారని అంతేకాకుండా దేవాలయాలలో పూజ కొరకు ఉపయోగించే దీపారాధన నూనెలు కూడా కల్తీ చేస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తక్షణమే ఆయా వ్యాపారస్తులపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్దేశించిన రేట్లతో నిత్యావసరాలు అమ్మకుండా అధిక ధరలకు అమ్ముతున్నారని నిత్యావసరాలు సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మారాయని తెలిపిన అన్ని విషయాలపై కలెక్టర్ గారు దృష్టిసారించాలని రమేష్ కుమార్ తెలిపారు.

## పట్టణాన్ని మెట్రోసిటీగా తీర్చిదిద్దుతున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణాన్ని మెట్రోసిటీ తరహాలో తీర్చిదిద్దటానికి చర్యలు తీసుకున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనరుతో ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరానికి జిల్లా కేంద్రం తీసుకురావడానికి తాను ఎంతో శ్రమించడం జరిగిందని జిల్లా కేంద్రం అయితేనే భీమవరం పట్టణం మెట్రోసిటీ తరహాలో పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు తమ తమ పనుల నిమిత్తం నిత్యం పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ కు, ఇతర ప్రభుత్వ ఉన్నత అధికారుల వద్దకు వస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగానే రైల్వే అండర్ టన్నెల్లను నిర్మించడం జరిగిందన్నారు. మెయిన్ రోడ్డుకు డివైడర్లు కూడా నిర్మిస్తున్నామని రానున్న రోజుల్లో పట్టడానికి రెండు ఫ్లయి ఓవర్లను మంజూరు చేయిస్తామని ఇందుకు సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దీనిపై ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వన్ టౌన్ లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి ప్రకాశం చౌక్ వరకు ఒకటి, అంబేద్కర్ సెంటర్ నుండి జువ్వలపాలెం రోడ్డులో చిన అమిరం రోడ్డు వరకు మరొక ఫ్లైఓవర్లను నిర్మించడం జరుగుతుందని వీటి నిర్మాణం కూడా జరిగితే భవిష్యత్తులో మరో ఇరవై ఏళ్ళపాటు ట్రాఫిక్ సమస్య అనేదే ఉండదన్నారు. ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరిగిందని మెయిన్ రోడ్లతోపాటు లింకురోడ్ల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి ఉంటేనే పట్టణ సుందరీకరణ జరుగుతుందని ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. భవిష్యత్తులో కూడా తాగునీటి సమస్య లేకుండా అమృత్ పథకంలో భారీ రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని ఇందులో దుర్గాపురంలో నిర్మించిన రిజర్వాయర్ మరికొద్ది రోజుల్లోనే వినియోగంలోకి వస్తుందన్నారు. ఎస్ ఆర్ కెఆర్ హైస్కూల్ వద్ద నిర్మిస్తున్న, బిసి కాలనీలో నిర్మిస్తున్న రిజర్వాయర్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. భీమవరం మున్సిపాలిటిని కార్పొరేషన్ చేసేదిశగా కూడా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇటీవలే మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేషుకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని త్వరలోనే కార్పొరేషన్ కాబోతుందన్నారు. అభివృద్ధి అనేది శాశ్వత ప్రాతిపదికన ఉండే విధంగా తాను కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యాభివద్ధికి సీఎం జగన్ కృషి:మండల ఎంపీపీ షేక్ బాజీ



మంతెనవారిపాలెం – (పిట్టలవానిపాలెం) : విద్యాభివద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని మండల ఎంపీపీ షేక్ బాజీ పేర్కొన్నారు.పిట్లవానిపాలెం మండల పరిధిలోని మంతెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు ఎంపీపీ షేక్ బాజీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల్లో విద్యార్థినీ విద్యార్థుల కోసం జగనన్న విద్యా కనుక అనే పేరుతో విద్యార్థులకు బ్యాగు మరియు బూట్లు సాక్షులు బ్యాగు తదితర వస్తువులు విద్యార్థులకు పనికొచ్చే వస్తువులన్నీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల కోసం అప్పుల పాలు కాకుండా ఉండేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే సీఎం జగన్ లక్ష్యమన్నారు. నాడు – నేడు పథకం ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు, అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న విద్యా కానుక పథకాలు అత్యద్భుతాలు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటపతి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. జయ కుమార్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అక్కల సముద్రాలు రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గున్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా ఎకనమిక్స్ టైమ్స్ లెజెండ్స్ ఇన్ ఇండియా అవార్డు ప్రదానం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రఖ్యాత మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ యలమంచి సదాశివరావుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన లెజెండ్స్ ఇన్ ఇండియా అవార్డు లభించింది. డాక్టర్స్ డే సందర్భంగా ఢిల్లీలో ఎకనమిక్స్ టైమ్స్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ సదాశివరావుకు ఈ పురస్కారాన్ని అందజేశారు. యలమంచి డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ద్వారా మూడున్నర దశాబ్దాలుగా వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ సదాశివరావు డయాబెటాలజీ విభాగంలో ఎకనమిక్స్ టైమ్స్ లెజెండ్స్ ఇన్ ఇండియా పురస్కారం లభించింది. కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి అనుప్రియా పాటిల్ చేతుల మీదుగా డాక్టర్ సదాశివరావు అవార్డును అందుకున్నారు. పూర్వ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ తదితర ప్రముఖులు అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని, డాక్టర్ యలమంచి సదాశివరావు సేవలను ప్రశంసించారు. ఈటీ లెజెండ్స్ ఇన్ ఇండియా అవార్డును అందుకున్న నేపథ్యంలో నగరంలోని మనార్ ఫుడ్ ప్లాజాలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ వై. సదాశివరావు మాట్లాడుతూ ఎకనమిక్స్ టైమ్స్ లెజెండ్స్ ఇన్ ఇండియా అవార్డును అందుకోవడం సంతోషాదయకమని అన్నారు. మధుమేహవ్యాధి పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించడంతో పాటు, అత్యాధునిక మధుమేహ వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో యలమంచి డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఎకనమిక్స్ టైమ్స్ అందించిన లెజెండ్స్ ఇన్ ఇండియా పురస్కారం అందుకున్న స్ఫూర్తితో సేవలను మరింత విస్తరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో యలమంచి డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ యలమంచి హిమన, డాక్టర్ ఐశ్వర్య పాల్గొన్నారు.

## వన్ ప్లస్ నోర్డ్ 2టి 5జీ ఆవిష్కరణ



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ టెక్నాలజీ బ్రాండ్ అయిన వన్ ప్లస్ తాజాగా నోర్డ్ 2టి 5జీను ఆవిష్కరించింది. కంపెనీ అత్యంత అందుబాటు స్మార్ట్ ఫోన్ శ్రేణి, వన్ ప్లస్ నోర్డ్ కు ఇది తాజా జోడింపు. వన్ ప్లస్ నోర్డ్ 2టి అనేది అంతా ఎంతగానో అభిమానించిన వన్ ప్లస్ నోర్డ్ 2 ఎసెన్షియల్స్ ను స్వీకరించింది. అంతేగాకుండా యూజర్లకు మరింతగా ఎలివేటెడ్అ నుభూతులను అందించేందుకు వాటిని భారీగా అప్ గ్రేడ్ చేసింది. వన్ ప్లస్ 10 ప్రొలో మొదటగా ప్రవేశపెట్టిన ఫ్లాగ్ షిప్ 80 ఓల్ట్స్ సూపర్ వూక్ ఫాస్ట్ చార్జింగ్ నే వన్ ప్లస్ నోర్డ్ 2టి ప్యాక్స్ కూడా ఉపయోగిస్తున్నాయి. వేగవంతమైన, మృదువైన అనుభూతిని అందించేందుకు వీలుగా ఇది వేగవంతమైన, సమగ్రంగా అప్ గ్రేడ్ చేయబడిన మీడియా టెక్ డైమెన్సిటీ 1300 చిప్ సెట్ తో వస్తుంది. వన్ ప్లస్ 10ఆర్ నుంచి మెరుగు పర్చబడిన ఏఐ ఫ్లాగ్ షిప్ కెమెరాను కలిగి ఉంటుంది. దాంతో పాటుగా ఆక్సీజన్ ఓఎస్ 12.1 ఉంటుందని వన్ ప్లస్ వ్యవస్థాపకులు పెటె లావ్ పేర్కొన్నారు.

## మాలమహానాడు పట్టణ యూత్ అధ్యక్షుడిగా కీర్తిపాటి రామారావు ని నియమించిన గోదా జాన్ పాల్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు



వినుకొండ జులై 05 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వినుకొండ పట్టణంలో జరిగిన ఒక సమావేశం లో నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పట్టణ మాలమహానాడు యూత్ అధ్యక్షుడిగా కీర్తిపాటి రామారావు కి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కొండ్రు విజయ్ చేతుల మీదగా నియామక పత్రం అందచేయటం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని మాలలు మరియు పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పనిచేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో పనిచేసే యువతను ఏకతాటిపైకి తెస్తూ %బాజ% వర్గీకరణ కు వ్యతిరేకం గా రాష్ట్ర మరియు జాతీయ కమిటీ పిలుపు మేరకు పనిచేయాలని ఆదేశించటం జరిగినది. ఈ సమావేశం లో నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కొమ్మతోటి కృపారావు, పట్టణ అధ్యక్షులు బేతం దేవానంద్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కనమాల అంకారావు, శావల్యాపురం మండల అధ్యక్షులు మాలప్రోలు ప్రకాష్, నరసరావుపేట నియోజకవర్గ సెక్రెటరీ జక్కాల జాన్ ప్రకాష్, కోతి బుల్లి బాబు పాల్గొన్నారు.

## వైసిపి ప్లీనరీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి!



చీరాల, జూలై 5, ప్రజాపాలన : తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం లో, మంగళవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయి రెడ్డి ఆధ్వర్యంలో, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. తొలుత వేటపాలెం మండలం పందిళ్లపల్లి నుండి నాయకుల తో బయలుదేరి, చీరాల వైఎస్సార్ సీపీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా సమావేశానికి తరలి వెళ్లారు. విజయసాయిరెడ్డి కారులోనే, మాజీ ఎమ్మెల్యే ఆమంచి, సమావేశానికి,హాజరు కావటం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈనెల8, 9 తేదీల్లో జరిగే వైసీపీ ప్లీనరీ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్ల పై ఈ ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ప్లీనరీ ని చరిత్రలో నిలిచిపోయేలా, దిగ్విజయవంతం అయ్యేలా చూడాలని, విజయసాయిరెడ్డి హాజరైన నేతలను కోరారు. నేతలతో కార్యాచరణ పై సమీక్షించి,పలు సలహాలు, సూచనలు చేశారు. సమావేశానికి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచితో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ప్రముఖ సీనియర్ నేతలు,ముఖ్య నాయకులు, అనుబంధసంఘాల ప్రతినిధులు హాజరు అయ్యారు.

## కోలాహలంగా, పండుగ వాతావరణంలా, మొదలైన పాఠశాలలు



చీరాల, జూలై 5, ప్రజాపాలన : పండుగ వాతావరణాన్ని తలపించేలా, పాఠశాలలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జగనన్న విద్యా కానుక అందుకోవడంతో, పాఠశాలలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాలలో, జరిగిన జగనన్న విద్యాకానుక కార్యక్రమానికి, ముఖ్యఅతిధిగా 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల. లలితకుమారి,గౌరవఅతిధిగా మల్లెల. రాజశేఖర్ లు హాజరై, విద్యార్థులకు,కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులను తలపించేలా, నూతన స్కూల్‌బ్యాగ్స్, బుక్స్, షూస్ వంటివి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బి. సాల్మన్‌రాజు, పేరెంట్స్‌కమిటీ ప్రతినిధులు యదాలమ్మ, సరోజిని, సీఆర్పీ. ధనలక్ష్మి, స్టాఫ్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, గాంధీ, చంద్రశేఖర్, పవని భానుచంద్రమూర్తి, సచివాలయం సిబ్బంది తదితరులు, జగనన్న విద్యాకానుక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ లో కట్టుదిట్టంగా ఏపీఈఏపీ సెట్ పరీక్షలు



చీరాల, జూలై 5, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో, ఏపీఈ ఏపీ సెట్ -2022 పరీక్షలు, కట్టుదిట్టంగా జరుగుతున్నాయి. ఈ పరీక్షా కేంద్రానికి 500మంది విద్యార్థులను కేటాయించగా, 488మంది హాజరైనట్లు, ప్రిన్సిపాల్ డాక్టర్. మొయిద. వేణు గోపాలరావు తెలిపారు. ఈ నెల 8వతేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్. వి. డి. అనిల్‌కుమార్, డాక్టర్ జి. కళాధర్ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారని, పరీక్షలకు హాజరయ్యేవిద్యార్థులకు,ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగిన సౌకర్యాలు కల్పించామని, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు వివరించారు.

## గుడ్ సమారిటెన్ పోస్టర్ విడుదల చేసిన రవాణా శాఖ కమీషనర్ పి. రాజబాబు.ఐ. ఎ. యస్.




గుంటూరు. జూలై 5. (ప్రజాపాలన ప్రతినిధి) :కృష్ణా జిల్లా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రాంతీయ అధ్యక్షులు బెతు రామమోహనారావు ఆధ్వర్యంలో విజయవాడలో రవాణా శాఖ కమీషనర్ పి. చిట్టి బాబు ఐ. ఎ. యస్ ని వారి కార్యాలయంలోమర్యాద పూర్వకంగా కలిశాము అని తెలిపారు. ఈ సందర్భంగా రవాణా శాఖ కమీషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కలిపించటానికి యన్. జి. ఓ లు భాగస్వామ్యం కావాలి అని రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ బాగా పనిచేస్తుంది అనిపేర్కొన్నారు అనంతరం"గుడ్ సమారిటెన్" పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కె. పరమశివ తదితరులు పాల్గొన్నారు.

# పెనమలూరు జడ్పీ స్కూల్ మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తాం

### జగనన్న విద్య కానుక పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు



మచిలీపట్నం కలెక్టరేట్: 05 జులై ప్రజాపాలన :రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషపేర్కొన్నారు. జగనన్న విద్యా కానుక జిల్లా స్థాయి కార్యక్రమం మాజీ మంత్రి పెనమలూరు శాసనసభ్యులు కొలుసుపార్థసారథి అధ్యక్షతన మంగళవారం పెనమలూరు జడ్పీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కోలుసు పార్థసారథి, పామర్రు శాసనసభ్యులుఅనిల్ కుమార్ లతో కలిసి విద్యార్థులకు జగనన్న విద్యా కిట్లు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థలో దేశంలోనే విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఏడాది జిల్లాలోవిద్యా రంగం లో సుమారు 500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని అన్నారు. పేద తల్లిదండ్రులకు విద్య భారంకాకుండా, డ్రాప వుట్స్ తగ్గించేందుకు అమ్మ ఒడి పథకం ప్రవేశపెట్టి ఏడాదికి 15 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తోందని, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, జగనన్న విద్య కానుక వంటి పథకాలు విద్యార్థులుసద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు కలిగి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారుపెనమలూరు జడ్పీ స్కూల్లో పరిశుభ్ర వాతావరణం తరగతి గదులు, ఆధునిక సాంకేతిక వసతులతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించిన కలెక్టర్ పాఠశాల హెచ్ఎం పై దుర్గా భవానిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పెనమలూరు పాఠశాలను మోడల్ పాఠశాలగా డిక్లేర్ చేస్తూ మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కృష్ణా జిల్లాలో 25 మండలాల్లో 1461 పాఠశాలకు చెందిన 1,29,921 విద్యార్థులకు జగనన్న విద్యా కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆర్థికస్థితి కారణంగా రాష్ట్రంలో ఏ పిల్లవాడు చదువుకు దూరం కాకూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి వంటిఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని, కేవలం అమ్మఒడికే 20 వేల కోట్లు, విద్యా కానుకకు 10 వేలకోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ విద్య లేనిదే మానవ మనుగడ లేదని ఈ విషయం గమనించిముఖ్యమంత్రి విద్యకు పెద్దపీట వేశారన్నారు. పేదలకు ఉన్నత విద్య అందుబాటులోకి తేవాలని పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం, నాడు నేడు క్రింద పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు పథకాలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత పాఠశాల హెచ్ఎం వై. దుర్గాభవాని నేతృత్వంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్పర్సన్ తాతినేని పద్మావతి, టిడ్కో డైరెక్టర్ పి రాఘవరావు, స్థానిక సర్పంచ్‌లింగాల భాస్కరరావు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొనగా,వివిధ శాఖల అధికార వర్గానికి సంబంధించి డీఈవో తాహీరా సుల్తానా, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ఎ. శేఖర్, ఉయ్యూరు ఆర్డీఓ విజయ్ కుమార్, తాసిల్దారు భద్రు, ఎంపీడీవో జె. విమ కుమారి, ఎంఈఓ కనకమహాలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నడిగడ్డ అక్రమ కేసుపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన జీ.వి..



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 5.(ప్రజాపాలన ప్రతినిధి): నడిగడ్డలో ఇటీవల జరిగిన దాడిలో పోలీసులు బనాయించిన అక్రమ కేసులపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరుతూ మంగళవారం నరసారావు పేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి చదలవాడ అరవింద బాబుతో కలసి నరసరావుపేటలో జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నడిగడ్డ గ్రామంలో ప్రజలు అమ్మవారు పొంగళ్ళు పెట్టుకుంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అల్లర్లు సృష్టించేందుకు బీసీ వర్గీలపై వైసీపీ వర్గీయులను రెచ్చగొట్టి అత్యంత దారుణంగా రాళ్లతో, మారనాయుధాలతో దాడులు చేసి తలలు పగలగొట్టడమే కాక ఎమ్మెల్యే ప్రోత్బలంతో బాధిత వర్గీలపై అక్రమంగా హత్యాయత్నం కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని ఖండిస్తూ కేసు పై న్యాయ విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. వినుకొండ సీఐ అశోక్ బాబు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తూ టిడిపి వర్గీలపై అక్రమంగా అత్యాయత్నం కేసులు పెడుతున్నారని అతనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి వర్గీయులపై దాడి చేసి తలలు పగలగొట్టి కుట్లుపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే పోలీసులు కనీసం ఫిర్యాదు కూడా తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. దెబ్బతిన్న వర్గీలపైనే సీఐ అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపారని వివరించారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న దుర్మార్గాలు, అన్యాయాలు, కిరాతకాలపై విచారణ జరపాలన్నారు. గ్రామంలో అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకుని మొక్కులు తీర్చుకునే హక్కు కూడా లేదా, దుర్మార్గంగా దాడులు చేసిన వారికి పోలీసులు వత్తాసు పలికితే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. జల్లయ్య హత్య కేసులో కూడా కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి దుర్మార్గంగా వ్యవహరించాలని, పోలీసులు దాడులు చేసిన వారిని చంపిన వారిని కాపాడితే ప్రజల్లో పోలీసులపై నమ్మకం నన్నగెలుతుందన్నారు. నడిగడ్డ ఘటనపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న మైనర్ బాలిక ఘటనపై విచారణ చేపట్టాలి



కావలి జులై 5 ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గేరు సమీపంలో షేక్. గాయాజుద్దీన్ ఇటుకల బట్టీ వద్ద శనివారం సాయంత్రం ప్రమీల (13) అను మైనర్ బాలిక ఉరివేసుకొని చనిపోయిన విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం నెల్లూరు జిల్లా సభ్యులు మంగళవారం కావలి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సీనా నాయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (ఘ్రా) నెల్లూరు జిల్లా ఛైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ బొగ్గేరు సమీపంలో షేక్ గయాజుద్దీన్ అనే అతను ఇటుక బట్టీలు నిర్వహిస్తూ చలంచెర్ల పెంచలయ్య, లక్ష్మమ్మ దంపతులకు ముందస్తుగా పదివేలు రూపాయలు సొమ్మును అడ్వాన్స్ గా చెల్లించి బాండెడ్ లేబర్స్ గా పనికి పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారితో పాటే వారి కుమార్తె ప్రమీల 13 సంవత్సరాల మైనర్ బాలిక ఆ ఇటుకుల బట్టిలో పనిచేస్తున్నట్లు తెలిసిందని చెప్పారు. శనివారం సాయంత్రం ఇటుక బట్టి వద్ద ప్రమీల ఉరి వేసుకున్నట్లు మీడియా ద్వారా తెలుసుకొని ఒక కమిటీ గా ఆత్మకూరు వెళ్లి విచారించామని ప్రమీలది ఆత్మహత్య కాదని ఉద్దేశపూర్వకంగా హత్యగావించబడినదిగా అనుమానంగా ఉందని తెలిపారు. ఈ సంఘటన జరిగిన పది రోజులకు ముందు చలంచర్ల పెంచలయ్య సరిగా పని చేయడం లేదని సదరు యజమాని గయాజుద్దీన్ విచక్షణారహితంగా కొట్టినాడని దానితో మనస్తాపం చెందిన పెంచలయ్య యజమానికి చెల్లించవలసిన అడ్వాన్స్ తిరిగి ఇచ్చివేయడానికి జయాజుద్దీన్ ఇటుకలబట్టి నుండి బయటికివెళ్లి వెళ్లిపోయాదని, భార్యా, పిల్లలు అక్కడే ఉన్నారన్నారు. శనివారం మధ్యాహ్నం ఇటుకలను ట్రాక్టర్లోకి లోడు చేయడానికి ఆ కుటుంబ సభ్యులను పిలవగా ప్రమీల పనికి పనికివెళ్లలేదు. ప్రమీల ఎక్కడ అని యజమాని అడుగగా రాలేదని వాళ్ళ అక్క చెప్పడంతో నేను వెళ్లి పిలుచుకొని వస్తానని వెళ్లిన యజమాని ఒక గంట తర్వాత వాళ్ళ వద్దకు వచ్చి మీ అమ్మాయి కనిపించడం లేదు ఎక్కడికి వెళ్లిందని వారితో చెప్పగా కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా ప్రమీల చెట్టుకు వేలాడుతూ కనిపించిందని కుటుంబసభ్యులు తెలిపారని అన్నారు. ప్రమీల ఒక్కటే ఇంట్లో ఉన్న సమయంలో యజమాని ఇంటికి వెళ్లడం, గంటసేపు తర్వాత మీ పాప కనిపించడం లేదని కుటుంబ సభ్యులకు చెప్పడం, చున్నీతో ఉరి వేసుకున్నదని చెప్పటం కూడా పలు అనుమానాలు కలిగిస్తున్నాయని, కావున సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రమీల ఏ విధంగా మరణించిందో విచారణ జరిపి ప్రమీల మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. 13 సంవత్సరాల మైనర్ బాలిక మృతి చెందితే దానిపై ఆత్మకూరు లేబర్ ఇన్స్పెక్టర్ ఎటువంటి విచారణ చేపట్టకపోవడం, సోమవారం కూడా అతను ఫోన్ ఆఫ్ చేసుకొని ఉండటం పలు అనుమానాలకు తావిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా చైర్-పర్సన్ కామాక్షి, జిల్లా యువజన విభాగ ఛైర్మన్ రిషికేష్, కావలి నియోజకవర్గ వైస్-చైర్ పర్సన్ జ్యోతి, కార్యదర్శి బ్రహ్మయ్య, ఉదయగిరి ఛైర్మన్ కోటేశ్వరరావు, కావలి మండల ఛైర్మన్ అంకమనాయుడు, మీడియా ఇంచార్జి రసూల్ పాల్గొన్నారు.

# ఆగ్నిపథ్ పథకం వలన నిరుద్యోగ యువతకు తీవ్రనష్టం

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పదకం వలన నిరుద్యోగ యువతకు తీవ్రనష్టం జరుగుతుందని, ప్రధాని చెప్పిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ నీటి మూటలే అని అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ తిరుమలై రామన్, సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. లిఅఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం హనుమాన్ పేట దాసరి భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నిరుద్యోగ యువతకు తీవ్రనష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అగ్నిపథ్ పథకం పేరుతో త్రివిధ దళాలను, భద్రతా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అయినా నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉద్యోగాలు అడిగితే పకోడీలు అమ్ముకోమని నిరుద్యోగ యువతను హేళన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతున్నారు అని విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర పర్యటనకు ప్రధాన మంత్రి వచ్చి వెళ్ళడం సిగ్గు చేటని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర అధ్యక్షత వహించగా మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ జి. ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి నక్కి. లెనిన్ బాబు, రాష్ట్ర ఆఫీస్ బెరర్స్ ఎం. యుగంధర్, జి. నగరాముడు, జి. సంతోష్, కత్తి. రవి. ఎం. వి. సుబ్బారావు,వై. బాబీ,యు. కారుమంచి,షేక్. సుభాని, లతో పాటు 26 జిల్లాల నుండి సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఏలూరికి శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘనస్వాగతం



పర్చూరు, జూలై 5, ప్రజాపాలన : అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని, స్వదేశానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మంగళ వారం తెల్లవారుజామున నాలుగు గంటలకు, హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్ద, కార్యకర్తలు నాయకులు అభిమాన నాయకుడికి, ఎదురేగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎయిర్ పోర్టు ప్రధానద్వారం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, అభిమానులు, జై తెలుగుదేశం. జై జై తెలుగుదేశం.., జై చంద్రబాబు. జై జై చంద్రబాబు.., జై ఏలూరి. జై జై ఏలూరి.., జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏలూరికి పూలవూలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పరుచూరు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు కార్యకర్తలు శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకోవడంతో సందడి నెలకొంది. ఏలూరి రాకతో ఎయిర్ పోర్టు ప్రాంగణం కోలాహలంగా మారింది. ఎమ్మెల్యే ఏలూరితో ఫోటోలు దిగేందుకు, పలువురు యువత పోటీపడ్డారు. ప్రాంతాలకు సంబంధం లేకుండా, తెలంగాణ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున యువత ఏలూరి స్వాగతం పలికిన తరలి వచ్చారు. పార్టీ అభివృద్ధి ధ్యేయంగా అధినేత చంద్రబాబు పై ఉన్న ప్రేమతో ఎల్లలు దాటి సైతం,చంద్రబాబు గొప్పతనాన్ని విజన్‌ను తెలియజేయడంతో ఏలూరిపై యువతకు క్రేజ్ పెరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై అభిమా నంతో పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ ప్రజల ప్రేమ అభిమా నాలే తనకు శ్రీరామరక్ష అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి తన ధ్యేయమని పునరుద్ఘాటించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు ఇదే పట్టుదలతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు చిన్నగంజాం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య, వీరగంధం ఆంజనేయులు, గ్యాస్ శ్రీనివాస్ ,వడ్లమూడి సాంబయ్య ,సుబ్బారావు, తెలుగు యు వత నాయకులు ఫరూక్ చైతన్య, బొల్లాపల్లి సిద్దు, గంజి మణికంఠ, నాగరాజు, శ్యామ్, సురేష్, రాజేష్, జీవన్, సతీష్, అఖిల్, హరికృష్ణ, శ్రావణ్, జనార్ధన్, రవి, తెలంగాణ యువ నాయకుడు సాయి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సినేషన్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై05: గుడివాడ ప్రభుత్వ వెటర్నరీ వైద్యశాల ప్రాంగణంలో ఈ నెల ఆరవ తేదీ బుధవారం వరల్డ్ జూనసిన్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని వెటర్నరీ శాఖ ఏడి మాధవరావు తెలియజేశారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం రోడ్డులో గల వెటర్నరీ వైద్యశాల ప్రాంగణంలో ఏడి మాధవరావు మీడియాతో మాట్లాడారు. ఆరో తేదీ బుధవారం అంతర్జాతీయ జూనోసిస్ డే ను పురస్కరించుకొని , వెటర్నరీ వైద్యశాల ప్రాంగణంలో ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే వ్యాక్సినేషన్ శిబిరాన్ని గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పెంపుడు కుక్కల యజమానులు చేసుకోవాలని ఏడి మాధవరావు సూచించారు.

## చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేయూత



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి జూలై5::గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ కొమరవల్లి జ్యోతి కుమార్తె తనీషా జెన్నీ (5సం.) పక్షవాతానికి గురైనది. మెదడులో రక్తం గూడుకట్టడం వలన ఆ చిన్నారి ఆరోగ్యం విషమ స్థితికి చేరినది. చిన్నారి గురించి సోషల్‌మీడియా ద్వారా తెలుసుకున్న గన్నవరం శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ గారు తాను స్వల్ప అస్వస్థతకు గురై హైదరాబాదులో వైద్యం పొందుతున్న పరిస్థితులలోనూ స్పందించి ఆ చిన్నారి వైద్యానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పాప చికిత్స పొందుతున్న పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనేక పరీక్షలు నిర్వహించిన అనంతరం మరింత లోతైన పరీక్షలు నిర్వహించవలసియున్నదని, తమ వద్ద ఆయా పరికరాలు అందుబాటులో లేవని, ఉన్నత ఆసుపత్రికి తీసుకెళ్ళాలని సూచించారు. విజయవాడ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చిన్నారిని తమ వాహనంలో అక్కడికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అక్కడ అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నందున మెరుగైన వైద్యం అందించడానికి అవకాశం ఉన్నదని, చిన్నారి తప్పకుండా కోలుకుంటుందని వారు భావిస్తున్నారు. వైద్య సహకారానికి, వైద్య సహాయానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు డా. వల్లభనేని వంశీ తాను అనారోగ్యంతో ఉన్నప్పటికీ చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

## దేవుడు ఇచ్చిన కానుకుజగనన్న విద్యా కనుక: ఎంపీపీ వై.నగేష్



హనుమాన్ జంక్షన్ ప్రజాపాలన ప్రతినిధి జూలై5::బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చందు రమాదేవి మాట్లాడుతూ కష్టపడి చదువే విద్యార్థులకు జగనన్న విద్య కనుక ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. బుక్స్,బ్యాగ్, టై,బెల్ట్,షూస్, స్కూల్ యూనిఫామ్, మొదలగునవి ఇవ్వడం జరిగిందని పేద విద్యార్థులకు దేవుడిచ్చిన గిఫ్ట్ అని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలి తెలియజేసరు. ఎంపీపీ వై. నగేష్ మాట్లాడుతూ,జగనన్న విద్యా కనుక ద్వారా ఇచ్చేటువంటి బుక్స్ ను జాగ్రత్తగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని తెలియజేసినరు. అదేవిధంగా గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ మన నియోజకవర్గ పరిధిలోని అన్ని స్కూల్ లో అన్ని వసతులు కల్పించుటకు కృషి చేస్తున్నారని. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షిస్తున్నారని తెలియజేసినరు. రాష్ట్ర మంతట పేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తు ఇంత పెద్ద ఎత్తున జగనన్న విద్యా కానుకలు అందజేసినందుకు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినరు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి ఎంపీపీ వై నగేష్ వైస్ ఎంపీపీ చందు రమాదేవి గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్ వైసిపి జిల్లా కార్యదర్శి కోడేబోయిన బాబి ఎంపీటీసీలు అమృతపల్లి సూర్యనారాయణ దూసర నిర్మల పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా హెచ్ఎం నిర్మల విద్యా కమిటీ చైర్మన్ డొక్కు మద్ది రామమ్మ వైస్ చైర్మన్ చందు రాజా కో ఆప్షన్ సభ్యులు షేక్ తనీషా, పంచాయతీ రాజ్,, ఏ.ఈ రాజు మోర్ల ఆంజనేయులు,గండి చెన్నారావు చందు శ్రీనివాసరావు, బొడ్డు మోహన్ రాజు, ఉపాధ్యాయులు అశోక్ రమణ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. పెరికీడు గ్రామంలో ని మండల ప్రాథమిక పాఠశాల ( నార్త్ ) , మండల ప్రాథమిక పాఠశాల ( సౌత్ ) మరియు ది జయదేవ్ హిందూ ఎయిడెడ్ స్కూల్స్ లలో జగన్ అన్న కానుకను బాపులపాడు మండలం వైస్ ఎంపీపీ పండు రాణి పెరికీడు వైస్ ప్రెసిడెంట్ మజ్జి దీవేన కుమార్ , తవ్వా మూర్తి , పండు నాగార్జున చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ పండు రాణి మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం "అమ్మ ఒడి" "విద్యాదీవన"విద్యా కానుక" "వసతి దీవెన" అందిస్తూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా తోడ్పాటు అందిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి జోగేశ్వరరావు,వార్డు మెంబర్ భట్టు రజని, బొచ్చా సురేష్, కోటే రాజు పాల్గొన్నారు .

## నడిగడ్డ అక్రమ కేసుపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన జీ.వి



వినుకొండ జులై 05 (ప్రజాపాలన ప్రతినిధి):నడిగడ్డలో ఇటీవల జరిగిన దాడిలో పోలీసులు బనాయించిన అక్రమ కేసులపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరుతూ మంగళవారం నరసారావు పేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి చదలవాడ అరవింద బాబుతో కలసి నరసరావుపేటలో జిల్లా ఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నడిగడ్డ గ్రామంలో ప్రజలు అమ్మవారు పొంగళ్ళు పెట్టుకుంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అల్లర్లు సృష్టించేందుకు బీసీ వర్గీలపై వైసీపీ వర్గీయులను రెచ్చగొట్టి అత్యంత దారుణంగా రాళ్లతో, మారనాయుధాలతో దాడులు చేసి తలలు పగలగొట్టడమే కాక ఎమ్మెల్యే ప్రోత్భలంతో బాధిత వర్గీలపై అక్రమంగా హత్యాయత్నం కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని ఖండిస్తూ కేసు పై న్యాయ విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. వినుకొండ సీఐ అశోక్ బాబు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తూ టిడిపి వర్గీలపై అక్రమంగా అత్యాయత్నం కేసులు పెడుతున్నారని అతనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి వర్గీయులపై దాడి చేసి తలలు పగలగొట్టి కుట్లుపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే పోలీసులు కనీసం ఫిర్యాదు కూడా తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. దెబ్బతిన్న వర్గీలపైనే సీఐ అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపారని వివరించారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న దుర్మార్గాలు, అన్యాయాలు, కిరాతకాలపై విచారణ జరపాలన్నారు. గ్రామంలో అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకుని మొక్కులు తీర్చుకునే హక్కు కూడా లేదా, దుర్మార్గంగా దాడులు చేసిన వారికి పోలీసులు వత్తాసు పలికితే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. జల్లయ్య హత్య కేసులో కూడా కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి దుర్మార్గంగా వ్యవహరించాలని, పోలీసులు దాడులు చేసిన వారిని చంపిన వారిని కాపాడితే ప్రజల్లో పోలీసులపై నమ్మకం సన్న గిలుతుందన్నారు. నడిగడ్డ ఘటనపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా వినుకొండ మండల టీడీపి నాయకులు.

## జగనన్న విద్యా కానుక వితరణ



కావలి జులై 5ప్రజాపాలన ప్రతినిధి: కావలి పురపాలక సంఘ పరిధిలోని మునిసిపల్ ఉన్నత పాఠశాల, 4వ వార్డు, పాతవూరులో జగనన్న విద్యా కానుక-3 కార్యక్రమము జరిగినది. సదరు కార్యక్రమమునకు 5 మరియు 6వ వార్డు ఇన్చార్జ్ శ్రీ జనిగర్ల మహేంద్ర యాదవ్, 7వ వార్డు ఇన్చార్జ్ ఆత్మకూరు కలగయ్య పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్ధిని విద్యారులకు జె వి కే కిట్లను పంపిణి చేయడము జరిగింది. జనిగర్ల మహేంద్ర యాదవ్ విద్యార్దులను అభినందించి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్దులకు ప్రధమ బహుమతి పోలూరు తేజశ్వని కి రూ 5,000 లు ద్వితియ బహుమతి మీర్జా తమన్నాజెహారా రూ 4,000 లు, తృతియ బహుమతి షేక్ ఆయేషా సుల్తానా రూ 3,000లు తన యొక్క స్వంత నిధులు ఇవ్వడం జరిగింది పాఠాశాల ప్రధానోపాధ్యాయురాలు యన్. పద్మతులసి ముగ్గురి విద్యార్దులకు స్వీట్లు, ఫైల్సు యిచ్చి అభినందించారు. కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు వై. యస్. ఆర్. సి. పి ఇన్చార్జ్ లు బ్రహ్మారెడ్డి, కృష్ణా రావు, పొనుగోటి అనురాధ పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి డి ఐ సి ఐ జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు సూచించారు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 05: కృష్ణాజిల్లా పారిశ్రామిక కేంద్రం ఆధ్వర్యంలో గుడివాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, యువతకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహిక పథకాల వివరాలను %ణ×జ×% అదికారులు తెలియజేశారు. నైపుణ్యం కలిగి ఉండి అవకాశాలు లేని ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులో ఉంచిందని, వాటిపై అవగాహన కలిగి ఉంటూ జిల్లా పారిశ్రామిక కేంద్రం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డి ఐ సి ఐ జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, ఎండిఓ వెంకటరమణ, జిల్లా పారిశ్రామిక కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష వికాసం సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత జ్ఞాన్ పీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 05: గుడివాడ పట్టణంలోని షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంధాలయంలో ప్రముఖ రచయిత జ్ఞాన్ పీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి వేడుకలను తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత భరద్వాజ చిత్రపటానికి సాహితీవేత్తలు పూలమాలలతో నివాళులర్పించి, ఆయన చేసిన రచనలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రచయిత మాల్యాద్రికి భరద్వాజ పురస్కారాన్ని అందజేసి తెలుగు భాష వికాస సమితి సభ్యులు సత్కరించారు. 1927 సంవత్సరంలో కృష్ణాజిల్లాలో జన్మించిన భరద్వాజ తాను రాసిన ,నవలలు రచనల ద్వారా దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందారని, ప్రధానంగా ఆయన రాసిన పాకుడు రాళ్లు అనే నవల ద్వారా ప్రతిష్టాత్మక జ్ఞాన్ పీఠ్ అవార్డును అందుకున్నారని విశ్రాంతి ఎంఈఓ భవిరి శంకర్నాథ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్, సాహితీవేత్తలు బొగ్గరపు తిరుపతయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగించాలి

### కలెక్టర్, సీఆర్డీఏ అధికారులకు ఫిర్యాదు::బాబీ, ఎంపీటీసీ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూలై5::బుద్ధవరం రోడ్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలు.. ఆక్రమణలను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు, సీఆర్ డి ఏ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గన్నవరం 1వ ఎంపీటీసీ సభ్యులు త్రిపురనేని బాబి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లే రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు పెరిగాయని చెప్పారు. ఎవరికి వారు పంచాయతీ డ్రైనేజీ తోపాటు రోడ్డు స్థలాన్ని కూడా ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సి ఆర్ డి ఏ అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనాలు పడుతున్నారని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేసి ఈ నిర్మాణాలు చేస్తున్నారని వివరించారు. ఆక్రమణలతో రోడ్డు రెండు పక్కల తగ్గిపోతుందని, కనీసం రెండు కార్లు తప్పుకోవడానికి కూడా వెళ్లలేదని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పెద్ద భవనాలు కదుతున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. భవిష్యత్తులో ఈ రోడ్డు విస్తరణ చేసి మండల పరిషత్ కార్యాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు. అయితే ఆక్రమణలో, అక్రమ కట్టడాల తో రోడ్డు విస్తరణ తగ్గిపోతుందని,దీనిపై ఉన్నతాధికారులు రంగంలోకి దిగి రోడ్డు సర్వే చేయించి ఆక్రమణలను తొలగించాలని, అక్రమ కట్టడాలు నిర్మూలించాలని కలెక్టర్ను కోరామన్నారు. అనుమతులు లేని కట్టడాలపై సీఆర్డీఏ అధికారులు రంగంలోకి దిగాలని విన్నవించినట్లు తెలిపారు.

## జగనన్న విద్యా కానుక కిట్టులు విద్యార్థులకు పంపిణీ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూలై5::విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో విద్యార్థులకు 8 రకాలు కలిగిన విద్యా కానుక కిట్టులను సర్పంచ్ వరి శ్రీదేవి , జడ్పీటీసీ సువర్ణరాజు , ఎంపీపీ. చెన్ను ప్రసన్నకుమారి పలువురు ప్రజాప్రతినిధులు , నాయకులు కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ వరి శ్రీదేవి,ఎంపిపీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం "అమ్మ ఒడి" "విద్యాదీవన"విద్యా కానుక" "వసతి దీవెన" అందిస్తూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా తోడ్పాటు అందిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,"జగనన్న విద్యా కానుక" ద్వారా విద్యార్థులకు 8 రకాల వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 5: ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషిపామర్రు టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగనన్న విద్యా కానుక కిట్లను శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ విద్యార్థులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది - ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,పేద విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల చదువులు భారం కాకూడదనే ఉద్దేశంతోనే వారికి అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు,వారి పిల్లలకు అవసరమైన స్కూల్ బ్యాగ్స్ -బుక్స్- టై- బెల్టు -షూ లతో పాటు వారికి అవసరమైన అన్ని వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తుందని , పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు ..



# కాంప్రమైజ్ కాని కల్యాణ్ రాముడు




నందమూరి ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోల్లో నందమూరి కల్యాణ్ రామ్ శైలి ప్రత్యేకం. జూలై 5 మంగళవారం ఆయన పుట్టిన రోజు. బాలగోపాలుడు సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించారు. 2003లో ఉ షాకిరణ్ మూవీస్ బ్యానర్ పై రామోజీరావు నిర్మించిన తొలి చూపులోనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఆశించిన విజయం దక్కలేదు. ఆ తరువాత ఆయన హీరోగా తొలి విజయాన్ని సొంతం చేసుకోవడానికి రెండేళ్లు పట్టింది. దానికి కూడా కల్యాణ్ రామ్ నిర్మాతగా మారి భారీ స్థాయిలో రిస్క్ చేస్తే తప్ప అతనికి సక్సెస్ వరించలేదు. కల్యాణ్ రామ్ రిస్క్ చేసి మరీ సక్సెస్ ని సొంతం చేసుకున్న మూవీ అతనొక్కడే%--.ఇదే సినిమాతో ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ ని స్థాపించి ఈ మూవీ కోసంచాలా పెద్ద రిస్కే చేశారు. సురేందర్ రెడ్డి రివేంజ్ డ్రామాగా తెరకెక్కించిన ఈ మూవీ హీరోగా కల్యాణ్ రామ్ కెరీర్ ని మలుపు తిప్పి ఆయనని హీరోగా నిలబెట్టింది. ఆ తరువాత కూడా ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో ప్రయోగాలు చేస్తూనే వచ్చారు. స్టార్ డైరెక్టర్లతో వర్క్ చేసే అవకాశం వున్నా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తన బ్యానర్ లోనే సినిమాలు చేస్తూ కొత్త వారిని ప్రోత్సహిస్తూ వస్తున్నారు.ఓం 3డీ వంటి ఎదురు దెబ్బలు తగిలినా ఎక్కడా రాజీపడకుండా అదే పంథాని అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారు. కొత్త తరహా సినిమాలతో పాటు స్టార్ డైరెక్టర్లతో కలిసి పాన్ ఇండియా మూవీస్ చేసే సత్తా ఫేమ్ వున్నా ఇప్పటికీ కొత్త వారికే అవకాశాలు ఇస్తూ ఆ సినిమాలని తానే నిర్మిస్తూ వస్తున్నారు. కథలోని కొత్తదనం దర్శకుడి పని తీరు నచ్చిందా? అనుభవాన్ని కూడా ప్రశ్నించకుండానే అవకాశాలు ఇస్తుంటారు నందమూరి కల్యాణ్ రామ్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ బింబిసార. ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ మూవీని రూపొందిస్తున్నారు.స్వీయ నిర్మాణ సంస్థ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మాతగా వ్యవహరిస్తూ కల్యాణ్ రామ్ నటిస్తున్నారు. ఈ మూవీ ద్వారా కొత్త దర్శకుడు మల్లిడి వశిష్టని పరిచయం చేస్తున్నారు. చరిత్రలో మిగిలిపోయిన ఓ పోరాట యోధుడి కథకు సైన్స్ ని మిక్స్ చేసి సరికొత్త నేపథ్యంలో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ప్రస్తుత కాలంతో పాటు పీరియాడిక్ స్టోరీగా విభిన్నంగా రెండు కాలాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. సోమవారం విడుదల చేసిన ట్రైలర్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. సినిమాలో 5 వ సెంచరీ కాలం నాటి మగధ సామ్రాజ్య కాలం నాటి పరిస్థితుల్లోని బింబిసారుడిగానూ ప్రస్తుత కాలానికి చెందిన వ్యక్తిగానూ కల్యాణ్ రామ్ రెండు భిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. అంతే కాకుండా ఇటీవల సీక్వెల్స్ పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బింబిసార పార్ట్ 2 కూడా వుంటుందని కల్యాణ్ రామ్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తారని కూడా చెప్పడంతో ఈ మూవీతో పాటు సీక్వెల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ట్రైలర్ తో అంచనాలు పెంచేసిన ఈ మూవీని ఆగస్టు 5న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా కల్యాణ్ రామ్ నటించి అత్యంత భారీ స్థాయిలో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అని నందమూరి ఫ్యాన్స్ తో పాటు విమర్శకులు సైతం అంటున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీతో పాటు కల్యాణ్ రామ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ లో నటించబోతున్నారు. ఈ మూవీకి డైరెక్టర్ ఎవరు? అనే వివరాలు త్వరలోనే మేకర్స్ వెల్లడించనున్నారు.

# చరణ్ ఎంట్రీ సీన్ కే అన్ని కోట్లు పెడుతున్నారా?



'ఆర్ఆర్ఆర్' వంటి బిగ్గెస్ట్ మల్టీస్టారర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను ఖాతాలో వేసుకోడమే కాకుండా పాన్ ఇండియా ఇమేజ్ ను సొంతం చేసుకున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఈయన ఇండియన్ స్టార్ డైరెక్టర్స్ లో ఒకరైన శంకర్ తో తన నెక్స్ట్ సినిమాను పట్టాలెక్కించాడు. ఇందులో బాలీవుడ్ భామ కియారా అద్వానీ హీరోయిన్గా నటిస్తోంది. చరణ్ కెరీర్ లో ఇది 15వ ప్రాజెక్ట్ కావడంతో.. 'ఆర్సీ15' వర్కింగ్ టైటిల్ తో గత ఏడాది ఈ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లారు.ఇప్పటికే యాభై శాతానికి పైగా చిత్రీకరణను పూర్తి చేసిన మేకర్స్.. మిగిలిన భాగాన్ని సైతం శరవేగంగా కంప్లీట్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అదేంటంటే.. 'ఆర్సీ 15'లో చరణ్ ఎంట్రీ సీన్ ను శంకర్ నెక్స్ట్ లెవల్ లో ప్లాన్ చేశారట. అందుకోసం హైదరాబాద్ లోని రామోజీ ఫిలింసిటీలో ఓ భారీ సెట్ నిర్మిస్తున్నారట.ఆ సెట్ లోనే చరణ్ ఎంట్రీ సీన్ ను షూట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. చరణ్ ఎంట్రీ సీన్ కోసమే మేకర్స్ రూ. 10 కోట్ల మేర ఖర్చు పెడుతున్నారని అంటున్నారు. ఇందులో ఎంత వరకు నిజమో తెలియదు గానీ.. ఈ న్యూస్ మాత్రం నెట్టింట తెగ హల్ చల్ చేస్తోంది. ఏదేమైనా పది కోట్ల రూపాయిలతో ఎంట్రీ సీన్ అంటే ఏ లెవల్ లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.కాగా ఈ చిత్రంలో సీనియర్ హీరో శ్రీకాంత్ అంజలి సునీల్ జయరామ్ నవీన్ చంద్ర తదితరులు కీలక పాత్రలను పోషిస్తుండగా.. తమన్ స్వరాలు అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ డైరెక్టర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి 'అధికారి' 'సర్కారోడు' 'సిటిజన్' అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయి.అలాగే ఈ సినిమాలో చరణ్ కెరీర్ లోనే తొలిసారిగా త్రిపాత్రాభినయం చేస్తున్నాడని ఎప్పటి నుండో గుసగుసలు వినిపిస్తున్నాయి. తండ్రి.. ఇద్దరు కొడుకుల పాత్రలో చరణ్ కనిపించనున్నాడట.ఒక కొడుకు నెగిటివ్ షేడ్ తో విలన్ గా.. మరో కొడుకు సివిల్ సర్వెంట్ గా అలరించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే బయటకు వచ్చిన చరణ్ డిఫరెంట్ లుక్స్ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చడంతో.. అభిమానులు 'ఆర్సీ 15' కోసం ఫుల్ ఎగ్జైట్ అయిపోతున్నారు.

# ఈసారి కామ్రేడ్ కోసం శ్రీవల్లి ఐటెం సాంగ్

గీత గోవిందం.. డియర్ కామ్రేడ్ సినిమాల్లో నటించి మంచి స్నేహితులుగా మారిన విజయ్ దేవరకొండ మరియు రష్మిక మందన్నా ల గురించి సోషల్ మీడియాలో... వెబ్ మీడియాలో రకరకాలుగా పుకార్లు షికార్లు చేయడం జరిగింది. ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం సాగుతుందనే వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆ వార్తలను ఇద్దరు కూడా కొట్టిపారేయడం జరిగింది.అయినా కూడా ఏదో మ్యాటర్ ఉంది అనే వార్తలు మాత్రం చాలా రోజులుగా రావడం మానడం లేదు. మరో వైపు వీరిద్దరి కాంబో సినిమా కోసం సినీ ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వారి కల పూరి జగన్నాద్ దర్శకత్వంలో రూపొందబోతున్న జనగణమన సినిమాతో నెరవేరబోతున్నట్లుగా సమాచారం అందుతోంది.పాన్ ఇండియా రేంజ్ లో రూపొందబోతున్న జనగణమన సినిమా లో రష్మిక మందన్నా కనిపించబోతుంది. హీరోయిన్ గా కాకుండా రౌడీ స్టార్ కోసం ఐటెం సాంగ్ ను రష్మిక మందన్నా చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. పుష్ప సినిమా లో హీరోయిన్ గా నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్ లో మంచి పాపులారిటీని దక్కించుకున్న విషయం తెల్సిందే.అందుకే రష్మిక మందన్నా ఐటెం సాంగ్ ఖచ్చితంగా జనగణమన కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. లైగర్ సినిమా తో అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విజయ్ దేవరకొండ మరో వైపు ఖుషి సినిమాను చేస్తున్నాడు. జనగణమన సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోంది.హీరోగా విజయ్ దేవరకొండ కు ఉన్న క్రేజ్ తో జనగణమన సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు పూరి చాలా ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నాడు. మహేష్ బాబుతో ఈ సినిమాను పూరి చేయాలని భావించాడు. కాని మహేష్ డేట్లు దొరక్క పోవడంతో డబుల్ కసితో విజయ్ దేవరకొండతో సినిమా ను చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది.సినిమా



ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తూ ఉండటం తో ప్రతి విషయంలో కూడా చాలా భారీగా ఆలోచిస్తున్నాడు. అందుకే ఐటెం సాంగ్ ను అత్యంత ఖర్చు పెట్టి రష్మిక తో చేయాలని భావిస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. జనగణమన సినిమా వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వస్తుందట. క్రేజీ కపుల్ ఐటెం సాంగ్ లో కనిపించినా కూడా ఫ్యాన్స్ పండుగ చేసుకోవడం ఖాయం.

# విక్రమ్ లాంటి కల్ట్ క్లాసిక్ లో మహేష్ నటించరా?




విశ్వనటుడు కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం విక్రమ్ ఇటీవలే విడుదలై సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో కమల్ హాసన్ నటనకు అభిమానులు జేజేలు పలికారు. విజయ్ సేతుపతి- ఫహద్ ఫాజిల్ తమ ఉత్తమ ప్రదర్శనలను ఇచ్చారని పొగడ్తలు అందుకున్నారు. సెలబ్రిటీలు సామాన్యులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కమల్ ప్రతిభను కొనియాడారు.ఇప్పుడు మహేష్ వంతు వచ్చింది. విక్రమ్ సినిమాని కమల్ నటనను ఈ మూవీ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ని మహేష్ ఒక రేంజులో పొగిడేసారు. ఈ చిత్రాన్ని న్యూ ఏజ్ కల్ట్ క్లాసిక్ అని అభివర్ణించారు. దర్శకనిర్మాతలతో ఏదో ఒక రోజు ఈ మూవీ చిత్రీకరించిన మొత్తం ప్రక్రియ గురించి చర్చించాలనుకుంటున్నట్లు వెల్లడించారు.అయితే దీనికి మహేష్ అభిమానులు సంతృప్తిగా లేరు. విక్రమ్ లాంటి కల్ట్ క్లాసిక్ లో మహేష్ నటించాలని ఫ్యాన్స్ వరుస ట్వీట్లు చేసారు.మహేష్ ట్వీట్ లోని వ్యాఖ్యల విభాగంలో అతన్ని ట్రోల్ చేసారు. మహేష్ అలాంటి యాక్షన్ థ్రిల్లర్ సినిమాలు చేయరని.. సామాజిక సందేశాలతో కూడిన అవే రొటీన్ చిత్రాలపై మాత్రమే దృష్టి సారిస్తానని అపహాస్యం చేశారు.మహేష్ వరుస ట్వీట్లను పరిశీలిస్తే అతడు విక్రమ్ మూవీ చూశాక ఎంతగా ఎమోషనల్ అయ్యారో అర్థమవుతుంది. ఆయన ట్వీట్లు ఇలా ఉన్నాయి. చవిక్రమ్... బ్లాక్ బస్టర్ సినిమా!! ఒక కొత్త-యుగం కల్ట్ క్లాసిక్!! డైరెక్టర్ లోకేష్.. మిమ్మల్ని కలుసుకోవడానికి .. విక్రమ్ మొత్తం ప్రక్రియ గురించి చర్చించడానికి ఇష్టపడతాను! మైండ్ బెండింగ్...సెన్సేషనల్ స్టఫ్ బ్రదర్!! అంటూ క్లాప్స్ ని కొట్టిన ఈమోజీలను మహేష్ షేర్ చేసారు.అబ్బురపరిచే నట ప్రదర్శనలు అంటూ విజయ్ సేతు ఆఫ్లు.. చఫహద్ ఫాసిల్ నటన ఇంతకంటే బాగుండదు! అని అన్నారు. వావ్! అనిరుధ్ ఎంత అద్భుతమైన మ్యూజికల్ స్కోర్! మీ కెరీర్ బెస్ట్! ఇది చాలా కాలం పాటు నా ప్లే జాబితాలో అగ్రస్థానంలో ఉ ండబోతోంది.. అని అన్నారు.కమల్ హాసన్ నటన గురించి వ్యాఖ్యానించేంత అర్హత లేదు. నేను చెప్పగలను ఒక్కటే.. మీకు పెద్ద అభిమానిగా ఇది నా గర్వకారణమైన క్షణాలలో ఒకటి!! సర్ మీకు మీ అద్భుతమైన బృందానికి అభినందనలు అని మహేష్ ఎంతో ఎగ్జయిట్ అవుతూ వ్యాఖ్యానించారు.అన్నట్టు అభిమానుల కోరిక మేరకు విక్రమ్ లాంటి యాక్షన్ థ్రిల్లర్ లో మహేష్ ఎందుకు నటించరో చెప్పాలి. లోకేష్ కనగరాజ్ ని కలిసి అలాంటి కథ గురించి అడుగుతారా లేదా? అన్నది వేచి చూడాలి.నిజానికి ఇంతకుముందు అర్జున్ రెడ్డి ఫేం సందీప్ వంగా వినిపించిన యానిమల్ (రణబీర్ చేస్తున్నారు) స్టోరీ కానీ.. సుకుమార్ వినిపించిన పుష్ప (బన్ని ఇప్పటికే బ్లాక్ బస్టర్ కొట్టారు) స్టోరీ కానీ మహేష్ ని పూర్తి డిఫరెంటుగా ఆవిష్కరించేందుకు దర్శకుల విలక్షణ ఎంపికలు. కానీ వాటిని మహేష్ తిరస్కరించారు. తనను అభిమానులు అలా చూడరన్నది అతడి అభిప్రాయం. కానీ ఇప్పుడు అభిమానులు యానిమల్ - పుష్ప లాంటివే కోరుకుంటున్నారు. మహేష్ విక్రమ్ లాంటి కల్ట్ క్లాసిక్ లో నటించాలని కోరుకోవడానికి కారణం అతడిని ఎప్పుడూ రొటీన్ గా చూడడం ఇష్టం లేకనే. నటుడిగా మహేష్ ఏ జోనర్ కి అయినా సూటవుతాడని నిరూపించాల్సి ఉంది.మహేష్ తదుపరి రాజమౌళితో భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. ఇది పూర్తయితే కానీ అతడు ఏ సినిమా చేస్తారు? అన్నదానిపై స్పష్టత రాదు. లోకేష్ కనగరాజ్- ప్రశాంత్ నీల్- సందీప్ రెడ్డి వంగా- సుకుమార్ లతో భవిష్యత్ లో మహేష్ ప్రయోగాలు చేస్తారనే ఆశిద్దాం.

## డైరెక్ట్ ఓటిటి రిలీజ్ కి సిద్ధమైన అనుపమ పరమేశ్వరన్ నెక్స్ట్ మూవీ!




నటి అనుపమ పరమేశ్వరన్ చివరిసారిగా నాని అంటే సుందరానికి చిత్రం లో ప్రత్యేక పాత్రలో కనిపించింది. ఇప్పుడు ఆమె రాబోయే చిత్రం బటర్ఫ్లై గురించి ఆసక్తికరమైన అప్డేట్ ఉంది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ని దాటేసింది. బటర్ఫ్లై డైరెక్ట్గా ఓటిటిలో విడుదలవుతుందని తాజాగా ధృవీకరించబడింది.ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ డిస్నీ ప్లస్ హాట్స్టార్ అతి త్వరలో ఈ చిత్రాన్ని ప్రీమియర్గా ప్రదర్శించనుంది. ఓటిటి ప్లాట్ఫారమ్ ఇంకా విడుదల తేదీని వెల్లడించలేదు. ఘంటా సతీష్ బాబు రచన మరియు దర్శకత్వం వహించిన ఈ బటర్ఫ్లై చిత్రం లో నిహాల్ కొదటి కీలక పాత్రలో నటించారు. ఈ థ్రిల్లర్లో భూమిక చావ్లా కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జెన్ నెక్స్ట్ మూవీస్ నిర్మించిన ఈ చిత్రానికి అర్విజ్ మరియు గిడియన్ కట్టా సంగీతం అందించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com